నేటి నిజం

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ శనివారం 29-4-2023 RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :29 సంచిక: 199 పేజీలు:6 వెల: రూ.1/-

రాష్ట్రంలో ఐదుగురు ఐఏఎస్ అధికారుల బదిలీ.. సమాచార శాఖ కమిషనర్‌గా కోరెం అశోక్ రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 28: తెలంగాణలో ఐదుగురు ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు. రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్‌గా కోరెం అశోక్ రెడ్డి నియామకం అయ్యారు. 2014 బ్యాచ్‌కు చెందిన అశోక్ రెడ్డి ప్రస్తుతం ఆర్థిక మంత్రి హరీశ్‌రావు దగ్గర ఓఎస్‌డీగా విధులు నిర్వర్తిస్తున్నారు. సీసీఎల్ఏ ప్రత్యేకాధికారిగా ఆశిష్ సంగ్వాన్, సీసీఎల్ఏ కార్యదర్శిగా బీ గోపీ నియామకం అయ్యారు. సీసీఎల్ఏ కార్యదర్శి కే హైమావతి, సీసీఎల్ఏ ప్రత్యేక అధికారి సత్య శారద కూడా బదిలీ అయ్యారు. ఈ ఇద్దరిని జీఏడీకి రిపోర్టు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు.

కూలిపోయిన రెండు ఆర్మీ హెలికాప్టర్లు

అలస్కా(అమెరికా) ఏప్రిల్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: అమెరికా దేశంలోని అలస్కా నగరంలో యూఎస్ మిలటరీకి చెందిన రెండు హెలికాప్టర్లు కూలిపోయాయి. మిలటరీ శిక్షణలోభాగంగా ఇద్దరు సైనికులతో ప్రయాణిస్తున్న రెండు ఆర్మీ హెలికాప్టర్లు ఒక్క సారిగా కుప్పకూలిపోయాయిశిక్షణ విమానాలు తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదం జరిగిన యూఎస్ ఆర్మీ హెలికాప్టర్లలో ఇద్దరు చొప్పున ఉన్నారు. ఈ ఏడాది అలస్కారాష్ట్రంలో రెండు సైనిక హెలికాప్టర్లు ప్రమాదానికి గురవడం రెండోసారి.ఆర్మీ హెలికాప్టర్ల ప్రమాదం గురించి ఎలాంటి సమాచారం అందలేదని యూఎస్ ఆర్మీ అలస్కా ప్రతినిధి జాన్ పెన్నెల్ చెప్పారు. హెలికాప్టర్ల ప్రమాద ఘటనపై విచారణ జరుపుతున్నామని, సమాచారం అందిన తర్వాత మరిన్ని వివరాలు అందజేస్తామని ఆర్మీ అధికారులు చెప్పారు. ఫిబ్రవరి నెలలో టాకీత్నా నుంచి టేకాఫ్ అయిన తర్వాత అపాచీ హెలికాప్టర్ కూలిపోవడంతో ఇద్దరు సైనికులు గాయపడ్డారు.

అయిదు విప్లవాలతో తెలంగాణ అద్భుత ప్రగతి-కెటిఆర్

హైదరాబాద్, ఏప్రిల్ 28:జల దృశ్యం నుంచి సుజల దృశ్యం దాకా.. మన పార్టీ ప్రగతి ప్రస్థానం కొనసాగుతోందని, సీఎం కేసీఆర్ దార్శనికత దేశానికి మార్గనిర్దేశం చేస్తోందని బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీ రామారావు అన్నారు. ఇదంతా ముందుచూపు కలిగిన మన ముఖ్యమంత్రితోనే సాధ్యమైందని స్పష్టం చేశారు. ఇటీవల తాను ఒక పెద్ద మనిషిని కలిసినపుడు "మీ ముఖ్యమంత్రిలో ఉద్యమకారుడే కాదు.. మంచి పరిపాలనాధక్షుడు కూడా ఉన్నాడు" అని చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా పార్టీ నాయకులకు గుర్తు చేశారు. ఈ రెండూ కలిసి ఉండడం చాలా అరుదు అని కొనియాడారు. బీఆర్ఎస్ పార్టీ, ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం.. సమగ్ర, సమతుల్య, సమీకృత, సమ్మిళిత అభివృద్ధితో కూడుకున్నదని, అందుకే కేసీఆర్ నేతృత్వంలో ముందుకు నడిచేందుకు దేశం కదిలి వస్తోందని పేర్కొన్నారు.

లెక్కా పత్రం లేకుండా చేసే పాలన అనేది కరెక్టు కాదు.. అది మన సీఎం నమ్మిన అంశమని కేటీఆర్ తెలిపారు. అందుకే రాష్ట్రం ఏర్పాటు-కాగానే సకల జనుల సర్వే నిర్వహించి జనాభా గణాంకాలతో అభివృద్ధిని సుసంపన్నం చేశారని వెల్లడించారు. దేశంలో 2.8 శాతం జనాభా కలిగిన తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సంక్షేమంతో 30శాతం అవార్డులను సొంతం చేసుకున్నదని తెలిపారు.

ప్రజలకు ఏం కావాలో.. వారేం కోరుకుంటారో.. అనేది మన అధినేతకు తెలిసినంతగా ఇతరులకు తెలవదనేది మేధావులు చెప్తున్న అంశంగా కేటీఆర్ పేర్కొన్నారు. అందుకే తెలంగాణలో ఇంతటి అభివృద్ధి సాధ్యమైందని వ్యాఖ్యానించారు. పల్లెలే కాదు పట్టణాలు కూడా గుణాత్మక అభివృద్ధిని నమోదు చేసుకుంటున్నాయన్నారు. పారిశ్రామికీకరణ పర్యావరణ హితంగా కొనసాగుతున్నదని, ధాన్యం దిగుబడి విపరీతంగా పెరిగిందని, విద్య, వైద్యం, భారీగా గురుకులాలు ఏర్పాటు- ఏకైక రాష్ట్రం కూడా తెలంగాణనేనని స్పష్టం చేశారు. 'మౌలిక వసతుల కల్పన అనేది అభివృద్ధికి మూలం అని నాటి అమెరికా అధ్యక్షుడు జాన్ ఎఫ్ కెనెడీ అన్నారు.. దేశంలో సహజ వనరులను వాడుకునే తెలివున్న ప్రభుత్వాలే లేవు.. "అబ్‌కీ బార్ కిసాన్ సర్కార్" అని సీఎం కేసీఆర్ పిడికిలి బిగిస్తే దేశమంతా గొప్పగా స్పందిస్తున్నది.. మహారాష్ట్రలో విజయవంతమౌతున్న సభలే అందుకు నిదర్శనం' అని కేటీఆర్ వెల్లడించారు.

తెలంగాణ రాష్ట్రం హరిత, శ్వేత (పాలు), నీలి (మత్స్య), పింక్ (మాంసం), ఎల్లో (ఆయిల్‌ఫాం).. ఐదు విప్లవాలతో ప్రగతిని సాధిస్తున్నదని తెలిపారు. 4.5 లక్షల కోట్ల రూపాయాలను కేవలం వ్యవసాయం, దానికి అనుబంధంగా రంగాలకే ఖర్చు చేయడం దేశంలోనే ఎన్నడూ జరగలేదన్నారు. పాలకు జీఎస్టీ వసూలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం అదానికి ఇచ్చిన పోర్టులకు ఎందుకు చేయట్లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. యువతను రాజకీయాల దిశగా చైతన్యం చేయాల్సిన అవసరం ఉందన్నారు. పొద్దున లేస్తే ప్రతి అంశాన్ని, మన జీవితాలను రాజకీయాలు ప్రభావితం చేస్తున్నప్పుడు.. రేపటితరం రాజకీయాల పట్ల అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అప్పులు తేవడం అనేది ఏదో తప్పుగా మాట్లాడుతున్న రాజకీయ నాయకులు ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు.

నేపాల్‌లో రెండు సార్లు భూకంపం...భయాందోళనల్లో జనం

ఖాట్మండు(నేపాల్) ఏప్రిల్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: నేపాల్ దేశంలో గురువారం రాత్రి రెండు సార్లు భూకంపం సంభవించిందినేపాల్ దేశంలోని బజురా దహకోట్ ప్రాంతంలో సంభవించిన భూకంపాలు రిక్టర్ స్కేలుపై 5.9, 4.8గా నమోదయ్యాయని నేషనల్ సెంటర్ ఫర్ సీస్మాలజీ వెల్లడించింది. అర్ధరాత్రి రెండు సార్లు భూకంపం సంభవించడంతో ఇళ్లలో నిద్రపోతున్న ప్రజలు బయటకు పరుగులు తీశారు.రాత్రివేళ వరుస భూకంపాలు సంభవించడంతో జనం కలవరపడ్డారు. గతంలో నేపాల్ దేశంలో భారీ భూకంపం సంభవించడంతో భూమి కంపించినపుడల్లా నేపాల్ ప్రజలు ఉలిక్కి పడుతున్నారు. గత భూకంపంలో ఆస్తి, ప్రాణ నష్టం అధికంగా జరిగింది.

టీఎస్‌పీఎస్సీ కేసులో హైకోర్టులో విచారణ

-విచారణ ఆలస్యంపై న్యాయస్థానం అసంతృప్తి

-విచారణపై రిపోర్ట్ జూన్ 5లోపు సమర్పించాలని ఆదేశాలు జారీ

హైదరాబాద్ ఏప్రిల్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: టీఎస్‌పీఎస్సీ కేసులో హైకోర్టులో విచారణ జరిగింది. ఈ విచారణకు ఏసీపీ నర్సింగరావు హాజరయ్యారు. టీఎస్‌పీఎస్సీ కేసు దర్యాప్తు ఎన్ని రోజుల్లో పూర్తి చేస్తారని న్యాయస్థానం ప్రశ్నించింది. విచారణపై రిపోర్ట్ జూన్ 5లోపు సమర్పిం చాలని ఆదేశాలు జారీ చేసింది. సిట్ ఇచ్చిన నివేదికపై న్యాయస్థానం సంతృప్తి వ్యక్తం చేసింది. విచారణ ఆలస్యంపై న్యాయస్థానం అసంతృప్తి వ్యక్తం చేసింది. ఎఫ్ఎస్ఎల్ రిపోర్ట్ ఇంకా రాలేదని.. కొంత ఆలస్యం అవుతుందని ఏజీ చెప్పారు. ప్రస్తుత దశలో ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేమని హైకోర్టు తెలిపింది. సిట్ దర్యాప్తు కొంత వరకూ సంతృప్తిగా ఉందని హైకోర్టు అభిప్రాయ పడింది. అయితే దర్యాప్తు వేగంగా జరగడం లేదని హైకోర్టు అభిప్రాయపడింది. జూన్ 5న తదుపరి దర్యాప్తు పురోగతి నివేదిక ఇవ్వాలని సిట్‌కు ఆదేశాలు జారీ చేసింది.

ఎప్పటి లోపు దర్యాప్తు పూర్తి చేస్తారని సిట్‌ను హైకోర్టు ప్రశ్నించింది. సెంట్రల్ ఫోరెన్సిక్ ల్యాబ్ నుంచి రిపోర్ట్ రావాల్సి ఉందని ఏజీ తెలిపారు. దర్యాప్తు మధ్యలో ఉన్నందున ఎలాంటి ఉత్తర్వులు ఇప్పుడు ఇవ్వలేమని హైకోర్టు తెలిపింది. టీఎస్పీఎస్సీలో ఉన్న అవుట్ సోర్సింగ్ సిబ్బంది అందరినీ విచారించారా? అని ప్రశ్నించింది. సిట్ దర్యాప్తు మెల్లగా నడుస్తున్నట్టు అనిపిస్తోందని పేర్కొంది. పేపర్ లీకేజీ కేసులో ప్రధాన నిందితడిగా ప్రవీణ్ గ్రూప్ 1 రాసేందుకు కమిషన్ అనుమతి పొంది ఎన్ఓసీ తీసుకున్నాడని హైకోర్టుకు ఏసీపీ నర్సింగ్ రావ్ తెలిపారు. ఏ - 16 ప్రశాంత్ రోల్ ఏంటని హైకోర్టు అడిగింది. దాక్యా నుంచి డబ్బులు పెట్టి పేపర్ కొన్న వాళ్లు మళ్లీ ఎవరికైనా అమ్మారా? అని హైకోర్టు ప్రశ్నించింది. తదుపరి విచారణను జూన్ 5కు వాయిదా వేసింది.

ఆ జిల్లాల్లో మూడు రోజులు వడగళ్ల వాన.. ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ

హైదరాబాద్, ఏప్రిల్ 28: రాష్ట్రంలో రాగల మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది.

ఈ మేరకు పలు జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. శుక్రవారం నుంచి శనివారం ఉదయం వరకు ఆదిలాబాద్, నిర్మల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వడగళ్లతో వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని పేర్కొంది. మిగతా జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు పడే అవకాశాలున్నాయని తెలిపింది.

శనివారం నుంచి ఆదివారం ఉదయం వరకు సూర్యాపేట, మహబూబాబాద్, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, నాగర్‌కర్నూల్ వర్షాలు పడే సూచనలున్నాయని చెప్పింది.

ఆదివారం నుంచి సోమవారం వరకు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, ఖమ్మం, నల్గొండ, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, యాదాద్రి భువనగిరి, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వడగళ్ల వానలు కురుస్తాయంటూ ఈ మేరకు ఆరెంజ్ అలెర్ట్‌ను జారీ చేసింది. మిగతా ప్రాంతాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఇదిలా ఉండగా.. గురువారం రాత్రి శుక్రవారం ఉదయం వరకు పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిశాయి.

పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలి

-మంత్రులు ప్రశాంత్ రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు

హైదరాబాద్, ఏప్రిల్ 28: తెలంగాణ సచివాలయానికి పేరు పెట్టిన విధంగానే పార్లమెంట్‌కు కూడా అంబేద్కర్ పేరును పెట్టాలని కేంద్రా న్ని రాష్ట్ర మంత్రులు వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు డిమాండ్ చేశారు. ఈనెల 30న ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించనున్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం భవనాన్ని శుక్రవారం ఎలక్ట్రిక్ వాహనంలో వారు కలియ తిరిగి పరిశీలించారు. భవనం లోపల కట్టడాలను పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ సూచనల మేరకు తెలంగాణ సచివాలయం దేశంలోనే గొప్ప కట్టడంగా రూపు దిద్దుకుందని పేర్కొన్నారు. సచివాలయానికి రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పేరు పెట్టడం హర్షణీయమని వెల్లడించారు.

లిక్కర్ స్కాంలో ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ మరో ఛార్జ్ షీట్ దాఖలు

న్యూ ఢిల్లీ ఏప్రిల్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ మరో ఛార్జ్ షీట్ దాఖలు చేసింది. కుంభకోణంలో మూడో అదనపు ఛార్జ్ షీట్‌ను ఈడీ దాఖలు చేసింది. అరుణ్ రామచంద్రన్ పిల్లై, అమన్ సింగ్ ఢాల్‌పై 3 వ ఛార్జ్ షీట్‌లో అభియోగాలు మోపింది. మద్యం విధానంలో అక్రమాలు, మనీ లాండరింగ్ వ్యవహారాలకు సంబంధించి అభియోగాలు మోపడం జరిగింది.ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి నాగ్ పాల్ ముందు ఈడి ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ మట్ట చార్జిషీట్ దాఖలు చేశారు. ఈడీ దాఖలు చేసిన ఛార్జి షీట్‌ను పరిగణనలోకి తీసుకోవడంపై నేడు (శుక్రవారం) ప్రత్యేక కోర్టు విచారణ జరపనుంది.

భారీగా తగ్గిన బంగారం.. రూ.60 వేల దిగువకు..!

హైదరాబాద్, ఏప్రిల్ 28:అంతర్జాతీయంగా బలహీన పరిస్థితుల నేపథ్యంలో శుక్రవారం దేశీయ బులియన్ మార్కెట్‌లో బంగారం ధర భారీగా తగ్గింది. దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల బంగారం (24 క్యారట్లు) ధర రూ.60 వేల దిగువకు పడిపోయింది. బులియన్ మార్కెట్‌లో తులం బంగారం ధర రూ.420 తగ్గి రూ.59,980 వద్ద స్థిర పడిందని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ తెలిపింది. గురువారం ట్రేడింగ్‌లో రూ.60,400 వద్ద ముగిసిన సంగతి తెలిసిందే.

అంతర్జాతీయ మార్కెట్‌లోనూ బంగారం ధర దిగి వచ్చింది. ఔన్స్ బంగారం ధర 1982 డాలర్లు పలికింది. అమెరికా పీసీఈ డేటా అంచనాల కంటే మెరుగ్గా నమోదు కావడంతో డాలర్ విలువ బలోపేతమైంది. ఫలితంగా శుక్రవారం ఆసియా మార్కెట్ల ప్రారంభ ట్రేడింగ్‌లో బంగారం ధర పడిపోయిందని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ కమొడిటీస్ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ తెలిపారు.

ఫ్యూచర్స్ మార్కెట్‌లోనూ బంగారం ధర డౌన్‌ట్రెండ్ కొనసాగింది. 24 క్యారట్ల పది గ్రాముల బంగారం ధర శుక్రవారం రూ.141 తగ్గి రూ.59,760 వద్ద నిలిచింది. మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో జూలై డెలివరీ గోల్డ్ కాంట్రాక్ట్ ధర రూ.141 (0.24శాతం) తగ్గి రూ.59,760 వద్ద స్థిర పడింది. అంతర్జాతీయంగానూ ఔన్స్ బంగారం ధర 0.42 శాతం తగ్గి 1990.60 డాలర్ల వద్ద ట్రేడయింది.

బంగారంతోపాటు వెండి ధర కూడా తగ్గుముఖం పట్టింది. కిలో వెండి ధర రూ.570 తగ్గి రూ.74,600 వద్ద ముగిసింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్స్ వెండి 24.82 డాలర్ల వద్ద స్థిర పడింది.

తమిళనాడులోని తిర్పూర్ మాదిరి తెలంగాణలో పవర్ లూమ్ క్లస్టర్ల అభివృద్ధి..! : మంత్రి కేటీఆర్

హైదరాబాద్, ఏప్రిల్ 28: రాష్ట్ర తాత్కాలిక సచివాలయం బీఆర్‌కే భవన్‌లో టెక్స్‌టైల్ శాఖపై మంత్రి కేటీఆర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టెక్స్‌టైల్ శాఖ నిర్వహిస్తున్న కార్యక్రమాలపైన, వాటి అమలు తీరుపైన అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నేతన్నల సంక్షేమమే లక్ష్యంగా తమ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ మార్గదర్శనంలో పనిచేస్తుందని తెలిపారు. కేసీఆర్ దిశానిర్దేశంలో ఇప్పటికే దేశంలో ఎక్కడా లేనివిధంగా నేతన్నల సంక్షేమం కోసం విభిన్న కార్యక్రమాలను చేపట్టినట్లు కేటీఆర్ వెల్లడించారు. నేతన్నలకు అత్యంత సులువుగా ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా అధికారులు తమ కార్యాచరణ కొనసాగించాలన్నారు. ఈ సందర్భంగా నేతన్నలకు అందిస్తున్న చేనేత మిత్ర లాంటి కార్యక్రమాల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న అన్ని పథకాలు అత్యంత సులభంగా నేతన్నలకు అందేలా అవసరమైన మార్పులను నేతన్నల సూచనల మేరకు చేయాలని సూచించారు.

టెక్స్‌టైల్ రంగాన్ని ఒక ప్రాధాన్యత రంగం

రాష్ట్రంలో టెక్స్‌టైల్ రంగం అభివృద్ధి కోసం ఈ రంగాన్ని ఒక ప్రాధాన్యత రంగంగా గుర్తించిన ప్రభుత్వం, రాష్ట్రంలో ఈ రంగం అభివృద్ధి కోసం మౌలిక వసతుల కల్పన కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో మినీ టెక్స్‌టైల్ పార్కులు, టెక్స్‌టైల్ పార్కులు, అప్పారెల్ పార్కుల అభివృద్ధిని చేపట్టామన్నారు. ఆయా పార్కుల్లో ఇంకా మిగిలిపోయిన పనులు ఏవైనా ఉంటే వెంటనే వాటిని పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో బ్లాక్ లెవల్ క్లస్టర్ల పనితీరుపైన, వాటి పురోగతిపైన ఒక నివేదికను వెంటనే తయారు చేసి అందిస్వాలని ఆదేశించారు. గుండ్ల పోచంపల్లి అప్పారెల్ పార్క్, గద్వాల్ హ్యాండ్లూమ్ పార్క్ కార్యక్రమాలపైన మంత్రి కేటీఆర్ ప్రత్యేకంగా సమీక్షించారు.

సంక్షేమ కార్యక్రమాలతో చేనేతకు ఎంతో భరోసా..

ప్రభుత్వం చేపట్టిన పలు సంక్షేమ కార్యక్రమాల ద్వారా ఈరోజు చేనేత రంగానికి ఎంతగానో భరోసా లభించిన విషయాన్ని ప్రస్తావించిన కేటీఆర్, చేనేత రంగంలోని నేతన్నల కళకు, వృత్తికి మరింత ఆదాయం వచ్చేలా తీసుకోవాల్సిన కార్యక్రమాలపైన అధ్యయనం చేయాలని అధికారులను కోరారు. చేనేత కార్మికులు అధికంగా ఉన్న నారాయణపేట, గద్వాల్, దుబ్బాక, కొడకండ్ల, మహాదేవపూర్, కొత్తకోట వంటి ప్రాంతాల్లో ప్రత్యేకంగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, మౌలిక వసతుల కల్పనకు అవసరమైన పనులపైన అధికారులు క్షేత్రస్థాయిలో మరింత అధ్యయనం చేసి ప్రస్తుతం ఉన్న పరిస్థితులకు అనుగుణంగా ఒక కార్యాచరణ రూపొందించాలన్నారు.

జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి..

ఆగస్టు 7వ తేదీన నిర్వహించబోయే జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని, ఆ

రంగంలోని అద్భుతమైన ప్రతిభ కనబరుస్తున్న నేతన్నలకు గుర్తింపు నిచ్చేలా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. హైదరాబాద్ నగరంలో చేనేత మ్యూజియాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు.

ఒకవైపు చేనేతల అభివృద్ధి కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలను భారీ ఎత్తున కొనసాగిస్తూనే రాష్ట్రంలో ఉపాధి కోసం నేతన్నలు విస్తృతంగా ఆధారపడిన పవర్‌లూమ్ రంగం కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపైన కూడా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఇందుకోసం దేశంలోనే అత్యంత ఆదర్శంగా ఉన్న తమిళనాడులోని తిర్పూర్ క్లస్టర్ మాదిరి ఒక సమీకృత పద్ధతిన, అత్యున్నత ప్రమాణాలతో కూడిన పవర్‌లూమ్ క్లస్టర్లను తెలంగాణలో అభివృద్ధి చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని కేటీఆర్ అధికారులకు సూచించారు. ఇందుకోసం తిర్పూర్ క్లస్టర్‌లో పర్యటించి అక్కడ ఉన్న ఆదర్శవంతమైన పద్ధతులను, అక్కడి నేతన్నలు తమ వృత్తి నైపుణ్యాన్ని పెంచుకున్న తీరు, వారు అనుసరిస్తున్న సాంకేతిక పరిజ్ఞానం (టెక్నాలజీ), జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లకు అనుగుణంగా చేస్తున్న నేత ఉత్పత్తుల తయారీ వంటి అనేక అంశాల పైన విస్తృతంగా అధ్యయనం చేయాలని సూచించారు. తిర్పూర్ లాంటి పవర్‌లూమ్ క్లస్టర్ల స్ఫూర్తితో తెలంగాణలోనూ నేతన్నల జీవితాల్లో మార్పు తీసుకువచ్చేందుకు, వారి ఆదాయాలను మరింత పెంచేందుకు అవసరమైన అన్ని కార్యక్రమాలను చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఇందుకు సంబంధించి అవసరమైన కార్యాచరణను వెంటనే ప్రతిపాదించాలని టెక్స్‌టైల్ శాఖ అధికారులకు మంత్రి కేటీఆర్ సూచించారు.

ఈ సమీక్షా సమావేశంలో చేనేత, పవర్‌లూమ్ కార్పొరేషన్ల చైర్మన్లు ఎల్ రమణ, గూడూరి ప్రవీణ్, టెక్స్‌టైల్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ

సౌజన్యంతో

కవన కిరణాలు తెలుగు సాహితీ సమాఖ్య

ఆధ్వర్యంలో

కవన కిరణాలు మూడవ కవితా సంకలనం,

పి. పద్మావతి గారి

'అమృత ధారలు',

'దివిటీలు',

'జీనేకా నామ్ జిందగి' (హింది)

మరియు

ఎం.వి.ఉమాదేవి గారి

'వనజ శతకం'

పుస్తకాల ఆవిష్కరణ

తేది : 29-04-2023 శనివారం,

ఉ. 9.00 గం.ల నుండి మ. 1.00 గం.ల వరకు

వేదిక : రవీంద్రభారతి సమావేశ మందిరం, హైదరాబాద్.

ముఖ్య అతిథులు

శ్రీ కె.వి.రమణాచారి గారు

(ఐఏఎస్(రి)తెలంగాణ ప్రభుత్వ సలహాదారు)

శ్రీ నందిని సిధారెడ్డి గారు

(తెలంగాణ సాహిత్య అకాడమి మాజి చైర్మన్)

గౌరవ అతిథులు

శ్రీ బైస దేవదాసు గారు

(నేటి నిజం పత్రిక సంపాదకులు)

శ్రీ దేవానంద్ నాగెల్ల గారు

(బహుజన సాహిత్య అకాడమి మహారాష్ట్ర శాఖ అధ్యక్షులు)

ఆత్మీయ అతిథులు

శ్రీ పోతు రాజారాం గారు

(ఆంధ్ర మహాసభ మాజి చైర్మన్)

శ్రీ మౌనశ్రీ మల్లిక్ గారు

(సినీ,టివి గీత రచయిత)

శ్రీ సాహిత్య ప్రకాశ్ గారు

(సినీ,టివి నటులు)

శ్రీ డా.అనిల్ కుమార్ గారు

(సాహిత్య, సామాజిక సేవకులు)

శ్రీ దీపక్ న్యాతి గారు

(సినీ దర్శకులు, పంది అవార్డు గ్రహీత)

శ్రీమతి పి.పద్మావతి గారు

(అమృత ధారలు, దివిటీలు రచయిత్రి)

శ్రీ జి.జి.రావు గారు

(ప్రధాన కార్యదర్శి)

సభాధ్యక్షులు:

శివ మంచాల

సాహిత్య సామాజిక విశిష్ట సేవారత్న జాతీయ పురస్కారం 2023. పురస్కార గ్రహీతలు:

శ్రీ బైస దేవదాసు గారు

శ్రీ పోతు రాజారాం గారు

నేటి కందం- నేటికి అందం

కం॥ "నిండైన కనుబొమ్మల మంటున
నిత్య పొద్దుదర మునాందు నవలావణ్యులన్
చిత్తము శుభ కాంక్షల
నత్యుత్తమ సుమ లలనలు నందింతు దెనన్ !!

-రాధశ్రీ

(ఏప్రిల్ 29 ప్రపంచ నృత్యదినోత్సవం

April 28: World Dance Day

సెల్:9494481210

రసాయన ఆయుధాలకు అన్ని జీవులు సమానమే..!

(29 ఏప్రిల్ ' రసాయన యుద్ధ క్షతగాత్రుల స్మారక దినం' సందర్భంగా)

'అంతర్జాతీయ రసాయన ఆయుధాల సమావేశం'లో తీసుకున్న నిర్ణయాలు 29 ఏప్రిల్ 1997 నుంచి అమలులోకి వచ్చాయి. 11 నవంబర్ 2005న ఐక్యరాజ్యసమితి నిర్వహించిన 10వ సర్వసభ్య సమావేశంలో నిర్ణయించిన ప్రకారం ప్రతి ఏటా 29 ఏప్రిల్ రోజున 'రసాయన యుద్ధ క్షతగాత్రుల స్మారక దినం' పాటించుట ఆనవాయితీగా మారింది. ఈ వేదికగా రసాయన యుద్ధ క్షతగాత్రులకు సంఘీభావాన్ని ప్రకటిస్తూ, ప్రాణాలు కోల్పోయిన మిలియన్ల ప్రజల ఆత్మశాంతికి ప్రార్థనలు చేయడం, విష రసాయనాల పట్ల అవగాహన, రసాయన ఆయుధాల వినియోగాన్ని నిషేధించాలనే ఉద్యమాలు చేపడతారు. ప్రపంచవ్యాప్తంగా 193 దేశాల సభ్యత్వం కలిగిన 98 శాతం అంతర్జాతీయ సమాజం ఏకగ్రీవంగా అంగీకరించినట్లు 'రసాయన ఆయుధాల నిషేధ సంస్థ (ఆర్గనైజేషన్ ఫర్ ది ప్రొహిబిషన్ ఆఫ్ కెమికల్ వెపన్స్, ఓపిసిడబ్ల్యూ)' సూచనల ప్రకారం రసాయన ఆయుధాలను నిషేధించాలనే విషయాలను మరోసారి పునరుద్ఘాటించడం జరుగుతుంది. ఓపిసిడబ్ల్యూ చొరవను గుర్తించిన నోబెల్ పురస్కార కమిటీ 2013లో ఆ సంస్థకు 'నోబెల్ శాంతి బహుమతి'ని కూడా ప్రకటించడం ముదావహం. 30 నవంబర్ రోజున కూడా 'రసాయన ఆయుద్ధ క్షతగార్తుల స్మారక దినం' పాటించుట కొన్ని దేశాల్లో జరుగుతున్నదని గుర్తుంచుకోవాలి.

రసాయన ఆయుధాల వినియోగం:

1914-18 మధ్య జరిగిన ప్రపంచ యుద్ధం-?లోనే విచక్షణారహితంగా రసాయన ఆయుద్ధాలను విరివిగా వినియోగించడం చరిత్రలో మరిచిపోలేని చీకటి కోణంగా నిలిచింది. ఈ మహా విపత్తులో లక్షకు పైగా మరణాలు, మిలియన్ల ప్రజలు గాయపడడం మరిచి పోలేని అమానవీయ దుర్ఘటనగా నిలిచింది. అదృష్టవశాత్తు 1939-45 మధ్య జరిగిన ప్రపంచ యుద్ధం-?లో ఎలాంటి రసాయన ఆయుధాలు వినియోగించక పోవడంతో అపార ఆస్థి ప్రాణ నష్టం నివారించినట్లు అయ్యింది. రసాయన ఆయుద్ధాలు సృష్టించే ఆస్థి ప్రాణ నష్టాలు, క్షతగాత్రుల రోదనలకు చలించిన అంతర్జాతీయ సమాజం 1993లో 'రసాయన ఆయుధాల సమావేశం' నిర్వహించి భవిష్యత్తులో రసాయన ఆయుధాల వినియోగాన్ని నిషేధించాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు.

రసాయన ఆయుధాల వర్గీకరణ:

ఓపిసిడ్ల్యూ నిర్వచనం ప్రకారం మానవాళి ఆరోగ్యానికి తీవ్ర హాని కలిగించడంతో పాటు ప్రాణాలు సహితం హరించగల రసాయనాలను 'రసాయన ఆయుధాలు'గా వర్గీకరిస్తారు. రసాయన ఆయుధాల్లో న్యూక్లియర్, బయలాజికల్, రేడియోలాజికల్, మాస్ డిస్ట్రక్షన్ వెపన్స్ అనబడే వర్గాలు ఉన్నాయి. మానవ శరీరంపై వాటి దుష్ప్రభావాన్ని బట్టి బ్లిస్టర్ ఏజంట్లు (ఫాస్ఫీన్ ఆక్సైమ్, లివిసైట్, మస్టర్డ్ గ్యాస్), నర్వ్ ఏజెంట్లు (సరిన్, సోమన్, తబున్), బ్లడ్ ఏజెంట్లు (సయనోజన్ క్లోరైడ్, హైడ్రోజన్ సయనైడ్), ఛోకింగ్ ఏజెంట్లు (క్లోరోపిక్రిన్, ఫాసజీన్, క్లోరిన్), లాక్రిమేటరీ ఏజెంట్లు (టియర్ గ్యాస్, పెప్పర్ స్ప్రే) లాంటి రసాయన ఆయుధాలు ఉన్నాయి. మానవ నిర్మిత 'విఎక్స్' అనే రసాయన ఆయుధం అత్యంత ప్రమాదకారి అని గుర్తించారు. వాయు/ద్రవ/ఘన రసాయన ఆయుధ వినియోగంతో మానవాళి మాత్రమే కాకుండా సకల జీవరాశి కూడా దుష్ప్రభావానికి గురి అవుతుంది.

రసాయన ఆయుధాల దుష్ప్రభావాలు:

అమెరికా, ఉత్తర కొరియా లాంటి పలు దేశాల్లో నేటికీ రసాయన ఆయుధాల నిల్వలు ఉన్నట్లు అనుమానిస్తున్నారు. రసాయన విషప్రభావానికి లోనైనపుడు చర్మం, కళ్ళు, ఊపిరితిత్తులు, వాయునాళం లాంటి అవయవాలు దుష్ప్రభావానికి గురి అవుతాయి. రసాయన ఆయుధ విష ప్రభావంతో ఊపిరి సమస్య, ఉక్కిరిబిక్కిరి కావడం, స్పర్శ చికాకు, కేంద్ర నాడీ మండలానికి నష్టం, కళ్ళు / ముక్కులోంచి నీరు కారడం, రక్తంలోకి విష రసాయనాలు చేరడం లాంటి తీవ్ర సమస్యలు ఉత్పన్నమై చివరకు మరణం కూడా కలుగవచ్చు. రసాయన ఆయుధాలతో మానవాళి, జీవరాశులు మరియు పర్యావరణం కూడా ప్రభావితం అవడం వల్ల అపార దీర్ఘకాలిక నష్టం వాటిల్లుతుంది.

చైనా సంధించిన జీవ ఆయుధంగా భావిస్తున్న కరోనా మహమ్మారి వల్ల మానవాళి మాత్రమే భయపడుతున్నది. రసాయన ఆయుధాల వల్ల మానవ జాతితో పాటు సమస్త జీవరాసులు, పర్యావరణం కూడా విష ప్రభావానికి గురి కావడం జరుగుతుంది. కరోనా వలె రసాయన ఆయుధాలకు కూడా పేద ధనిక విచక్షణలు లేవు. వాటి ముందు అందరూ సమానమే. ఇలాంటి అత్యంత ప్రమాదకర రసాయన ఆయుధాల వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలని సమస్త మానవ సమాజం ముక్తకంఠంతో కోరుతున్నది. విభేదాలను చర్చలతో, పట్టువిడుపులతో పరిష్కరించుకుంటూ, యుద్ధాలు లేని ప్రపంచాన్ని మానవీయ కోణంలో ప్రేమల పునాదుల మీద నిర్మించుకుందాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

భూమిని చదును చేస్తున్న గిరిజనులను అడ్డుకున్న అటవీశాఖ అధికారులు

- తండా వాసులు చదును చేస్తున్న ట్రాక్టర్లను తీసుకెళ్ళిన అటవీశాఖ అధికారులు

-అటవీ అధికారులను నిర్బంధించిన తండా వాసులు

కామారెడ్డి ఏప్రిల్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూ స్):: మాచారెడ్డి మండలంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. పాత ఎల్లంపేట, దుర్గమ్మ గుడి తండా సమీపంలో అటవి భూమిని చదును చేస్తున్న గిరిజనులను అటవీశాఖ అధికారులు అడ్డుకున్నారు.

దీంతో తండావాసులు, అధికారుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ క్రమంలో తండా వాసులు చదును చేస్తున్న ట్రాక్టర్లను తీసుకుని పారిపోయారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తతగా మారింది. అటవీ అధికారులను తండా వాసులు నిర్బంధించారు. అక్కడ డ్యూటీలో ఉన్న బీట్ ఆఫీసర్ ప్రశాంత్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో బీట్ ఆఫీసర్ ఉన్నతాధికారులకు అక్కడ పరిస్థితిని వివరించారు.

దీంతో స్థానిక సెక్షన్ ఆఫీసర్ పవన్ తన సిబ్బందితో సంఘటన ప్రదేశానికి చేరుకుని తండా వాసులను చెల్లాచెదురు చేశారు. విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తులపై మాచారెడ్డి డిప్యూటీ రేంజ్ రమేష్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.కాగా మాచారెడ్డి మండలంలో గత కొంతకాలంగా అటవీ భూములను ఆక్రమిస్తూ ఆ పరిసర ప్రాంత రైతులు, గిరిజనులు సాగు చేస్తున్నారు.

ఈ విషయం తెలుసుకున్న పాత ఎల్లంపేట గ్రామ పరిధిలో భూములను పరిశీలించేందుకు అటవిశాఖ సిబ్బంది వెళ్లారు. చదును చేస్తున్న గిరిజనులను ప్రశ్నించారు. ఈ క్రమంలో గిరిజనులు-అటవీ సిబ్బంది మధ్య వాగ్వాదం జరిగింది. నిబంధనలకు విరుద్ధంగా భూములను సాగు చేస్తున్నారని, దీనిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు అన్నారు. దీంతో గిరిజనలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. సిబ్బందిపై తిరగబడి.. నిర్బంధించారు. దీంతో సిబ్బంది ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ జరుగుతోంది.

నిరంతర విద్యుత్ అందిస్తాం.. మంత్రి పెద్దిరెడ్డి

తిరుపతి ఏప్రిల్ 28: విద్యుత్ అంతరాయం లేకుండా సరఫరా చేస్తామని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లో పోర్టల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఇంకా గ్రామ, వార్డు సచివాలయంలో కూడా విద్యుత్ కు సంబంధిత సమస్యలపై ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలో ఇక నుంచి సచివాలయంలో కూడా విద్యుత్ కి సంబంధించి ఫిర్యాదు చేయొచ్చన్నారు. గత ఏడాది అత్యధికంగా ఒక రోజులో 232 మిలియన్ యూనిట్లు వినియోగిస్తే ఈ ఏడాది 248, మిలియన్ యూనిట్లు అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ఇదొక నిదర్శనమని తెలియజేశారు.

అధికారులు శ్రమిస్తున్నారని, మరింత బాధ్యతగా పనిచేయాలని సూచించారు. రైతులకు, గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

దేశంలో రేడియో కనెక్టివిటీని అభివృద్ధి పరచే ప్రయాసలో భాగంగా, 91 ఎఫ్ఎమ్ ట్రాన్స్‌మిటర్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:వంద వాట్ సామర్థ్యాన్ని కలిగివుండేటట వంటి 91 ఎఫ్ఎమ్ ట్రాన్స్ మిటర్ లను ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఏప్రిల్ 28 వ తేదీ నాడు ఉదయం పూట 10:30 గంటల వేళకు వీడియో కాన్ఫరెన్స్ మాధ్యం ద్వారా ప్రారంభించనున్నారు. దీనితో దేశంలో రేడియో కనెక్టివిటీ కి మరింత గా దన్ను లభించనుంది.

దేశం లో ఎఫ్ఎమ్ కనెక్టివిటీ ని పెంచడాని కి ప్రభుత్వం కంకణం కట్టుకొంది. దేశం లోని 18 రాష్ట్రాల లో మరియు రెండు కేంద్రపాలిత ప్రాంతాల లో 84 జిల్లాల లో ఒక్కొక్కటీ 100 వాట్ సామర్థ్యం కలిగిన 91 ఎఫ్ఎమ్ ట్రాన్స్ మిటర్ ల ను కొత్త గా స్థాపించడమైంది. మహత్వాకాంక్ష యుక్త జిల్లాల లో మరియు సరిహద్దు ప్రాంతాల లో సేవల ను పెంచడం పై ఈ విస్తరణ కార్యక్రమం లో ప్రధానం గా శ్రద్ధ తీసుకోవడం జరిగింది. ఎఫ్ఎమ్ ప్రసారాల కవరేజీ ని బిహార్, ఝార్ ఖండ్, ఒడిశా, పశ్చిమ బంగాల్, అసమ్, మేఘాలయ, నాగాలాండ్, హరియాణా, రాజస్థాన్, ఉత్తర్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, ఆంధ్ర ప్రదేశ్, కేరళ, తెలంగాణ, ఛత్తీస్ గఢ్, గుజరాత్, మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర లు, కేంద్రపాలిత ప్రాంతాలు లద్దాఖ్, ఇంకా అండమాన్ మరియు నికోబార్ దీవులలో విస్తరించడమైంది. ఆకాశవాణి ఎఫ్ఎమ్ సేవ ల పరం గా ఈ విస్తరణ తో ఇంతవరకు రేడియో మాధ్యం లభ్యం కాకుండా ఉన్నటువంటి రెండు కోట్ల మంది కి ఈ తరహా సేవ అందుబాటు లోకి రానుంది. ఇది దాదాపు గా 35,000 చదరపు కిలో మీటర్ ల కు పైగా ప్రాంతం లో ఈ విధమైనటువంటి సేవల ను విస్తరింప చేయనుంది.

సామాన్య ప్రజానీకం చెంతకు చేరుకోవడం లో రేడియో ప్రముఖ పాత్ర ను పోషిస్తుంది అని ప్రధాన మంత్రి గట్టి గా నమ్ముతున్నారు. సాధ్యమైనంత ఎక్కువ మంది శ్రోతల వద్ద కు చేరుకోవడానికి ఈ మాధ్యం యొక్క విశిష్టమైన బలాన్ని వినియోగించుకోవడానికని ప్రధాన మంత్రి 'మన్ కీ బాత్' ('మనసు లో మాట') కార్యక్రమాన్ని ఆరంభించారు. మనసు లో మాట కార్యక్రమం ప్రస్తుతం ప్రతిష్ఠాత్మకమైనటువంటి వందో ఎపిసోడ్ కు చేరువ లో ఉంది.

2022-23లో చేసిన సేకరణను అధిగమించి, కొనసాగుతున్న ఆర్ఎంఎస్ కాలంలో 195 ఎల్ఎంటిల గోధుమల సేకరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:ఆర్ఎంఎస్ 2022-23లో, 188ఎల్ఎంటిల సేకరణ జరిగింది. అయితే, 26 ఏప్రిల్ 2023వరకు ఆర్ఎంఎస్ 2023-24లో గోధుమ సేకరణ 195 ఎల్ఎంటిలుగా ఉంది. ఇది రైతులకు ఎంతో మేలు చేకూర్చింది. ప్రస్తుతం కొనసాగుతున్న గోధుమ సేకరణ కార్యకలాపాల సందర్భంగా దాదాపు 14.96 లక్షల మంది రైతులకు రూ. 41148 కోట్లను కనీస మద్దతు ధరను చెల్లించారు.

ముఖ్యంగా, ప్రధాన పాలు వరుసగా 89.79 ఎల్ఎంటి, 54.26 ఎల్ఎంటిలు, 49.47ఎల్ఎంటిల సేకరణతో మూడు గోధుమ సేకరణ రాష్ట్రాలైన పంజాబ్, హర్యానా, మధ్యప్రదేశ్‌ల నుంచి వచ్చింది.

ఈ ఏడాది పెరుగుతున్నసేకరణకు దోహదపడుతున్న ప్రధాన కారకాల్లో ఒకటి, అకాల వర్షాల కారణంగా మెరుపు నష్టపోవడాన్ని దృష్టిలో పెట్టుకుని, గోధుమల సేకరణ నాణ్యత నిర్దేశాలలో భారత ప్రభుత్వం సడలింపులను మంజూరు చేయడం. దీనితో, రైతులకు నష్టాలు తగ్గి, తక్కువ ధరలకు అమ్మకునే దుస్థితిని నిరోధించవచ్చు.

అలాగే, గ్రామ/ పంచాయతీ స్థాయిల్లో సేకరణ కేంద్రాలను తెరిచేందుకు, మరింత మెరుగ్గా రైతులను చేరుకునేందుకు వీలుగా ఉనికిలో ఉన్న నిర్దిష్ట సేకరణ కేంద్రాలకు అదనంగా సహకార సంఘాలు/ గ్రామ పంచాయతీలు/ అర్హతియాలు తదితరాల ద్వారా సేకరణను కేంద్ర ప్రభుత్వం అనుమతించింది.

దీనికి తోడుగా, బియ్యం సేకరణ కూడా సజావుగా సాగుతోంది. కెఎంఎస్ 2022-23లో ఖరీఫ్ పంట సందర్భంగా 26.04.2023వరకు 354 ఎల్ఎంటి బియ్యాన్ని సేకరించారు. ఇంకా 140 ఎల్ఎంటి ఇంకా సేకరించవలసి ఉంది. అంతేకాకుండా, కెఎంఎస్ 2022-23 రబీ పంట సందర్భంగా 106 ఎల్ఎంటి బియ్యాన్ని సేకరించాలన్నది అంచనా.

కేంద్ర పూల్ లో గోదుమ, బియ్యపు సంయుక్త స్టాక్ పరిస్థితి 510 ఎల్ఎంటిని దాటిపోయింది. ఇది ఆహార ధాన్యాల అవసరాలను తీర్చేందుకు దేశాన్ని సౌకర్యవంతమైన పరిస్థితిలో ఉంచింది. ప్రస్తుతం కొనసాగుతున్న గోధుమ, బియ్యపు సేకరణతో, ప్రభుత్వ ధాన్యాగారాలలో ఆహార ధాన్యాల స్టాక్ స్థాయి పెరుగుతోంది.

ఏపీ భవన్ వివాదం ఇప్పట్లో కొలిక్కి రాదా!

హైదరాబాద్ ఏప్రిల్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన జరిగి తొమ్మిదేళ్లయ్యింది.. ఇంతవరకూ తెలుగు రాష్ట్రాల మధ్య ఒక్కటంటే ఒక్కటీ పక్కాగా విభజన జరగనేలేదు. ఇటు ఉమ్మడి రాజధాని హైదరాబాద్‌లో అటు దేశ రాజధాని ఢిల్లీలో భవనాల విషయంలో ఇప్పటికీ అన్నీ పెండింగ్‌లోనే ఉండిపోయాయి. వైసీపీ అధికారంలోకి వచ్చాక తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేసీఆర్-వైఎస్ జగన్ కూర్చొని కొన్ని విషయాల్లో ఏకాభిప్రాయాలు రావడంతో కొలిక్కి వచ్చాయి. ఇవన్నీ పక్కనెడితే.. ఢిల్లీలోని ఏపీ భవన్ వ్యవహారం మాత్రం విభజన జరిగినప్పట్నుంచీ ఇప్పటి వరకూ కొలిక్కి రాలేదు..? అసలు తొమ్మిదేళ్లుగా ఎందుకు లెక్క తేలట్లేదు..? ఈ భవన్ విషయంలో ఏపీ ఏమంటోంది..? తెలంగాణ ఏమంటోంది..? ఇంతకీ కేంద్రం ఏమంటోంది..?

ఢిల్లీలో తెలుగువారికి చిరునామాగా ఉండేది ఒకే ఒక్క ఏపీ భవన్ మాత్రమే. తెలుగు రాష్ట్రాల నుంచి ప్రజాప్రతినిధులు ఎప్పుడు హస్తిన వెళ్లినా ఇక్కడే విడిది చేస్తుంటారు. ఇక్కడ్నుంచి అధికారులు, ప్రజాప్రతినిధులు అధికారిక కార్యకలాపాలన్ని సాగిస్తుంటారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన తర్వాత అన్నతల పంపకాల్లో కొలిక్కి రాని వాటిలో ఏపీ భవన్ కూడా ఒకటి. విభజన విషయమై పలుమార్లు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలతో కేంద్రం చర్చలు జరిగినప్పటికీ కొలిక్కి రాలేదు. విభజన కీలక దశకు చేరుకుందనే విషయాలన్నీ వార్తల్లో చూస్తున్నామే కానీ ఇన్నేళ్లుగా పంచాయితీ మాత్రం తెగలేదు. దాదాపు ఏడు వేల కోట్ల రుపాయల విలువ చేసే 20 ఎకరాల భూములు మాకు కావాలని ఏపీ.. కాదు కాదు మాకే కావాలని తెలంగాణ ప్రభుత్వాలు పట్టుబట్టుకుని కూర్చున్నాయి. ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలతో చర్చలు జరిపిన ప్రతిసారీ కొత్త ప్రతిపాదనలు తెరపైకి వస్తున్నాయి. దీంతో విభజన మరింత ఆలస్యమవుతోంది. రాష్ట్ర విభజన సమయంలోనే ఉమ్మడి ఆస్తులను ఏపీ, తెలంగాణకు 52:48 నిష్పత్తిలో పంచారు. ఢిల్లీ అశోకా రోడ్డుతో పాటు మాధవరావు సింధియా మార్గ్‌లో కలిపి రెండు రాష్ట్రాలకు 19.733 ఎకరాల భూమి ఉంది. ఇందులో ఏపీ వాటా 4.3885 ఎకరాలుగా కేంద్రం నిర్ణయించింది. దీని విలువ రూ.1,703.6 కోట్లుగా అధికారులు అంచనా వేస్తున్నారు. ఇక తెలంగాణ విషయానికొస్తే.. 4.3375 ఎకరాల వాటా ఉంది. దీని విలువ రూ.1,694.4 కోట్లుగా ఉంది. ఇలా 0.511 ఎకరాల రోడ్డులో రెండు రాష్ట్రాలకు చెరో 0.2555 ఎకరాల వాటా లభిస్తుంది. దీని విలువ రూ.160 కోట్లు ఉంది. తెలంగాణ ప్రభుత్వానికి గోదావరి బ్లాక్ 4.082 ఎకరా భూమి దాని విలువ రూ.1,614.40 కోట్లు కాగా.. రూ.1,318 కోట్లు విలువ చేసే నర్సింగ్ హాస్టల్ 3.367 ఎకరాల భూమి ఉన్నాయి.

- వాస్తవానికి ప్రత్యేక తెలంగాణ వచ్చిన తర్వాత ఢిల్లీలో రెండు రాష్ట్రాల ఉమ్మడి స్థిరాస్తులను కేంద్రం దాదాపు పంచిపెట్టేసింది. అయితే ఏపీ భవన్ విషయం ఇరువురి ప్రతిపాదనలతోనే సమయం సరిపోతోంది. ఏపీ భవన్ ఎలాగైనా సరే దక్కించుకోవాలని తెలంగాణ ప్రభుత్వం చేయాల్సిన ప్రయత్నాలన్నీ చేస్తోంది. ఎందుకంటే.. ఈ భవన్‌తో తెలంగాణ ప్రజలకు భావోద్వేగ సంబంధాలున్నాయి. కాబట్టి వదులుకునేందుకు ఏ మాత్రం సిద్ధంగా లేదు. ఇందుకోసం తమకు వదిలేస్తే.. దానికి బదులుగా పటౌడీ హౌస్‌లో తమకున్న ఏడెకరాలకు పైగా స్థలాన్ని తీసుకుని అక్కడ కొత్త భవనాన్ని నిర్మించుకోవాలని ఏపీ అధికారులను తెలంగాణ ప్రభుత్వం పదేపదే కోరుతోంది. నిజాం నిర్మించిన హైదరాబాద్ హౌస్‌కు అనుకొని ఉన్న స్థలంతో రాష్ట్ర ప్రజలకు భావోద్వేగ సంబంధాలున్నాయని తెలంగాణ సర్కార్ చెబుతోంది.

- అశోకా రోడ్డు కూడలిలో ఉన్న శబరి బ్లాక్‌లో ప్రస్తుతం ఏపీ భవన్ కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఉమ్మడి రాష్ట్రంలో శబరి బ్లాక్ గవర్నర్ విడిది కేంద్రంగా ఉండేది. దీంతో పాటు సీనియర్ రాజకీయ నాయకులు ఇందులోనే బస చేసేవారు. శబరి, గోదావరి బ్లాక్‌ల మధ్య రోడ్డు ఉంది. శబరి బ్లాక్ సైతం తెలంగాణకే కావాలని అధికారులు కోరుతున్నారు. దీనికి ఏపీ అంగీకరిస్తే మాత్రం కీలకమైన కూడలిలో ఏపీ అస్తిత్వం, చరిత్ర కనుమరుగు అవుతుందనే వాదనలు గట్టిగానే వినిపిస్తున్నాయి. దీంతో ఏపీ ప్రభుత్వం ఆలోచనలో పడింది. ఇప్పటికే హైదరాబాద్‌లో పంచుకోవాల్సిన వాటి విషయంలో కూడా ఏపీ ప్రభుత్వం అప్పన్నంగా అన్నీ కట్టబెట్టేసిందనే ఆరోపణలు వచ్చాయి. అందుకే ఈసారి మళ్లీ నిందలు రాకుండా చూసుకునేందుకు ప్రభుత్వం సమాలోచనలు చేస్తోంది. దీంతో పాటు పునర్విభజన చట్టంలోని షెడ్యూల్- 9లో పొందుపరిచిన 91 ఇన్‌స్టిట్యూషన్స్, షెడ్యూల్- 10 కింద చేర్చిన 142 ఇతర సంస్థల్లో అధిక భాగం హైదరాబాద్‌లోనే ఉన్నాయని, వాటిని కూడా విభజించాలంటూ ఏపీ ప్రభుత్వం డిమాండ్ చేస్తోంది.

- ఇవన్నీ ఒక ఎత్తయితే.. 58:42 నిష్పత్తిలో ఏపీకి దక్కాల్సిన భూమికి మార్కెట్ ధర ప్రకారం ధర చెల్లించేందుకు సిద్ధంగా ఉందని తెలంగాణ అధికారులు చెబుతున్నారు. అయితే ఈ ప్రతిపాదనకు ఏపీ అధికారుల నుంచి మాత్రం ఎలాంటి స్పందన రాలేదు. సీఎం జగన్ మోహన్ రెడ్డితో చర్చించాక ఏ నిర్ణయమైనా తీసుకుంటామని ఇటీవల కేంద్ర హోంశాఖ జరిపిన చర్చల్లో ఏపీ అధికారులు తెలిపారు. దీంతో సమావేశం ప్రారంభమైన అరగంట వ్యవధిలోనే పూర్తయ్యింది. కీలకంగా చర్చించిన తర్వాత వచ్చేవారం మరోసారి సమావేశం కావాలని కేంద్రం హోం శాఖ ఆదేశించగా.. ఇరు రాష్ట్రాల అధికారులు అంగీకారం తెలిపారు. వచ్చేవారం ఏపీ భవన్ వ్యవహారం కొలిక్కి వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయని తెలుస్తోంది.

ఏపీ భవన్ విషయంలో ఇరు ప్రభుత్వాలు మాకంటే మాకు కావాల్సిందేనని గట్టిగానే పట్టుబట్టాయి. తెలంగాణ అయితే ఎట్టి పరిస్థితుల్లో ఏపీ భవన్‌ను దక్కించుకోవాల్సిందేనని విశ్వప్రయత్నాలే చేస్తుండగా.. జగన్ మాత్రం ఆలోచనలో పడ్డారట. మరి ఫైనల్‌గా జగన్ ఏం నిర్ణయం తీసుకుంటారనేదానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. తొమ్మిదేళ్లుగా నడుస్తూనే ఉన్న ఈ విభజన వ్యవహారం వచ్చేవారంతో అయినా కొలిక్కి వస్తుందో లేకుంటే.. మళ్లీ వాయిదాలకే పరిమితం అవుతుందో వేచి చూడాల్సిందే మరి.

బీసీల పట్ల వైసీపీ, టీడీపీలది కపట ప్రేమ: తులసి రెడ్డి

కడప ఏప్రిల్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్):: బీసీల పట్ల వైసీపీ, టీడీపీలది కపట ప్రేమ మాత్రమే అని.. బీసీల నిజ నేస్తం కాంగ్రెస్ ఒక్కటే అని మాజీ రాజ్యసభ సభ్యులు, ఏపీసీసీ మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్.తులసి రెడ్డి వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. 1970 లోనే విద్యా, ఉద్యోగాల్లో కాంగ్రెస్ పార్టీ బీసీలకు 25 శాతం రిజర్వషన్లు కల్పించిందని తెలిపారు. 1993లోనే స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించిందని గుర్తుచేశారు. అలాగే 2008లో కాంగ్రెస్ పార్టీ బీసీ విద్యార్థులకు ఫీజ్ రీయింబర్స్ మెంట్, స్కాలర్షిప్ పథకాలను ప్రారంభించిందన్నారు. 1994లోనే కాంగ్రెస్ పార్టీ సచివాలయంలో బీసీ డిపార్ట్‌మెంట్‌ను ప్రారంభించిందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీ 4 బీసీ కమిషన్లు, బీసీ హాస్టళ్లు, బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలు స్థాపించిందని తెలిపారు. ఇప్పటికైనా వైసీపీ, టీడీపీలు బీసీల పట్ల మొసలి కన్నీరు కార్చడం మానుకోవాలని తులసిరెడ్డి హితవుపలికారు.

శతజయంతి ఉత్సవాలు చేసే అర్హత బాబుకు లేదు- మంత్రి రోజా

అమరావతి, ఏప్రిల్ 28: ఎన్టీఆర్ కు వెన్నుపోటు పొడిచి, పార్టీని లాక్కున్న చంద్రబాబు ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు నిర్వహించడం హాస్యాస్పదంగా ఉందని కృష్ణాజిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా విమర్శించారు. శుక్రవారం మచిలీపట్నం ఆర్ అండ్ బీ అతిథి గృహం వద్ద మీడియాతో మాట్లాడుతూ ఎన్టీఆర్ పేరు చెప్పుకుని అధికారంలోకి వచ్చేందుకు చంద్రబాబు డ్రామాలు ఆడుతున్నారని ఎద్దేవా చేశారు.

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాత్రమే చంద్రబాబుకు ఎన్టీఆర్, ఎన్టీఆర్ కుటుంబం గుర్తుకొస్తుందని విమర్శించారు. అధికారంలో ఉన్నప్పుడు మాత్రం ఎన్టీఆర్ గుర్తుకు రారని చెప్పారు.చంద్రబాబుకు ఎన్టీఆర్ మీద నిజంగా ప్రేమ ఉంటే 14ఏళ్లు సీఎంగా ఉండి ఏ ఒక్క జిల్లాకైనా ఎన్టీఆర్ పేరు పెట్టారా అని ప్రశ్నించారు. ఎన్టీఆర్ పై ఉన్న గౌరవంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జిల్లాకు ఎన్టీఆర్ పేరు పెట్టారని గుర్తు చేశారు. ఎన్టీఆర్ చంద్రబాబుపై తీవ్ర స్థాయిలో ఆరోపణ చేశారని గుర్తు చేశారు. తడిగుడ్డతో గొంతుకోసే వ్యక్తి చంద్ర బాబు అన్నారు. భార్యని చూసుకోలే నోడు దేశాన్ని ఏం ఉద్ధరిస్తాడని మోడీని తిట్టారని.. రాహుల్ గాంధీతో చేతులు కలిపి మోడీని గద్దె దించుతామని గత ఎన్నికల ముందు ఆర్భాటం చేశారని పేర్కొన్నారు.

ప్యాక్షన్ రిపీట్ కావొద్దు.. ఎమ్మెల్యే పెద్దారెడ్డి

అమరావతి, ఏప్రిల్ 28:ఫ్యాక్షన్ రిపీట్ కావొద్దని, యల్లనూరు మండలంలోని అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారంటూ తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి యల్లనూరు పోలీస్ స్టేషన్ లో ధర్నా చేపట్టారు. గత రెండు రోజుల క్రితం మండలంలోని దంతాలపల్లి గ్రామంలో వైసీపీ పార్టీకి చెందిన భోగతి నారాయణ రెడ్డి, తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. ఇనుప రాడ్లతో దాడికి ప్రతిదాడులు చేసుకోవడం జరిగింది. చట్టానికి అందరూ సమానమే అని చెప్పుకొచ్చే పోలీసులు కేతిరెడ్డి పెద్దారెడ్డి వర్గానికి చెందిన వ్యక్తులపై 307సెక్షన్ కింద కేసు నమోదు చేయడం జరిగింది. ఇందులో మరోవర్గం అయిన భోగతి నారాయణ రెడ్డి వర్గం వ్యక్తులపై 324సెక్షన్ కింద కేసు నమోదు చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేసిన తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి శుక్రవారం యల్లనూరు పోలీస్ స్టేషన్ లో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా తాడిపత్రి ఎమ్మెల్యే విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ? యల్లనూరు మండలంలో అనుబంధ గ్రామాలు కలుపుకొని సుమారు 38గ్రామాలు వున్నాయన్నారు. ఇందులో ప్యాక్షన్ గ్రామాలు 18దాకా ఉన్నాయన్నారు.

అందులో దంతాలపల్లి గ్రామం ప్రత్యేకం అన్నారు. ఆ గ్రామానికి ఇటు అనంతపురం జిల్లా అటు కడప జిల్లాకు సంబంధాలు ఎక్కువ. మండలంలో ఆ గ్రామం నుండే ప్యాక్షన్ ప్రారంభమైందని, అందుకే మండలంలో ఫ్యాక్షన్ పునరావృతం కాకూడదన్నదే అభిప్రాయమన్నారు.

అందుకే తాను ఈ రోజు పోలీస్ స్టేషన్ కు రావాల్సి వచ్చిందన్నారు. తాను తాడిపత్రి-నియోజకవర్గానికి ఎమ్మెల్యే కాక

పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు మద్దతుగా పరికపల్లి

ఖమ్మం, ఏప్రిల్ 28: (నేటినిజం ప్రతినిధి): కొనిజర్ల మండలంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు మరియు ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శుల క్రమబద్ధీకరణ సమ్మె మద్దతుకై కొనిజర్ల తాసిల్దార్ కార్యాలయం ముందు సమ్మె చేస్తున్న విషయం తెలుసుకొని వారి సమ్మెకు మద్దతుగా పొంగులేటి శీనన్న సైన్యం సంఘీభావం తెలుపుతూ ఈ సందర్భంగా పెద్దమునగాల గ్రామ సర్పంచ్ పరికపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ... జూనియర్ పంచాయతీ కార్యదర్శులు మరియు ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులని నోటిఫికేషన్ లో ఇచ్చిన విధంగా గ్రేడ్-4 పంచాయతీ కార్యదర్శులుగా రెగ్యులరైజ్ చేసి ఈ నాలుగు సంవత్సరాల ప్రోబేషన్ కాలాన్ని సర్వీస్ కాలంగా పరిగణించాలని,ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు అందరిని కూడా జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా క్రమబద్ధీకరించి వారు, అవుట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శిగా విధుల్లో చేరిన తేదీ నుండి సర్వీస్ కాలంగా పరిగణిస్తూ రెగ్యులర్ చేయాలని కోరుతూ..విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల కుటుంబాలకు ఎక్స్రేషియా ప్రకటించాలని,వారి కుటుంబాలలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా సర్వీసును రెగ్యులరైజ్ చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మత్యశాఖ అధ్యక్షులు పిట్టల వెంకటేశ్వర్లు,మరికంటి ఎల్లయ్య,నాయకులు పోనాటి బాబు,పాపకంటి చిన్నబాబు,తాళ్లూరి నవీన్,నరేంద్ర నాయుడు, బండారి శ్రీనివాస్,కొట్టాకొల్లూరి నరసింహారావు,పెద్దగోపతి యూత్ అధ్యక్షులు రంజిత్ తదితరులు ఉన్నారు.

పాల్వంచ మండలంలో పొంగులేటి పర్యటన

భద్రాద్రికొత్తగూడెం,ఏప్రిల్28(నేటినిజం ప్రతినిధి): ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాల్వంచ మండలంలో శుక్రవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా మండలంలోని మనుకుల్ల,పుల్లాయిగూడెం, పాతపురారం,కొత్తపురారం,లక్ష్మీదేవిపల్లి తదితర గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో పలు కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు.పలు శుభకార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు.ఆపదలో అండగా ఉంటాననే భరోసా ఇస్తూ తన పర్యటనను కొనసాగించారు.పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు.

పాల్ఘర్‌లో సాధువులపై మూకమ్మడి హత్య కేసులో సుప్రీంకోర్టు కీలక నిర్ణయం

న్యూఢిల్లీ ఏప్రిల్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: మహారాష్ట్ర పాల్ఘర్‌లో సాధువులపై మూకమ్మడి దాడి, హత్య కేసులో సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. సీబీఐవిచారణకు అనుమతిచ్చింది. ఘటనపై సీబీఐ విచారణకు అనుమతించాలంటూ షిండే సర్కారు సుప్రీం కోర్టును కోరడంతో అనుమతి మంజూరు చేసింది. అంతకు ముందు ఉద్ధవ్ థాక్రే సంకీర్ణ ప్రభుత్వం ఘటనపై సీబీఐ దర్యాప్తునకు అంగీకరించలేదు.పాల్ఘర్ జిల్లా గడ్చిఛాలి దగ్గర 2020 ఏప్రిల్ 16న రాత్రి సమయంలో ఇద్దరు సాధువులు మహరాజ్ కల్పవృక్షగిరి (70), సుశీల్‌గిరి మహరాజ్ (35), వారి కారు డ్రైవర్ నిలేశ్ తెల్గాడే 30)పై స్థానికులు కర్రలు, రాడ్లు, రాళ్లతో దాడిచేసి చంపేశారు. సాధువులు ఇద్దరూ గుజరాత్‌లోని అంత్యక్రియల్లో పాల్గొనేందుకు వెళుతుండగా ఈ ఘటన జరిగింది. పిల్లల్ని ఎత్తుకెళ్లే దొంగలుగా అనుమానించి సాధువులను స్థానికులు చంపేసినట్లు పోలీసులు చెప్పారు. తమ సమక్షంలోనే అల్లరి మూకలు కొట్టి చంపుతున్నా పోలీసులు చోద్యం చూశారు. దీంతో ఈ ఘటనలో ఐదుగురు పోలీసులను సస్పెండ్ చేశారు. ఈ కేసుతో సంబంధమున్న 100 మందికి పైగా నిందితులను పోలీసులు అరెస్ట్ చేయగా వారందరికీ ఎప్పుడో బెయిల్ కూడా లభించింది.మరోవైపు ఈ కేసులో సీఐడీ ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. 4500 పేజీల ఛార్జ్‌షీటులో 165 మంది నిందితులపై అభియోగాలు నమోదు చేశారు. వీరిలో 11 మంది బాల నేరస్థులు కూడా ఉన్నారు.ఘటనపై దర్యాప్తు నివేదికను అందజేయాలని మహారాష్ట్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు గతంలోనే ఆదేశించింది. ఈ దాడి పోలీసుల సమక్షంలోనే జరిగినా.. స్పందించలేదంటూ దాఖలైన ఓ పిటిషన్‌పై అత్యున్నత న్యాయస్థానం ఈవిధంగా స్పందించింది.పుకార్లు ఎవరు సృష్టించారు? అంత పెద్ద సంఖ్యలో జనం అక్కడ ఎలా గుమికూడారనే విషయాలపై లోతుగా విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని నాడు బీజేపీ, హిందూ సంస్థలు డిమాండ్ చేశాయి.

దేశానికి ఆదర్శం తెలంగాణ సంక్షేమ పథకాలు..!

-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

-62 మంది లబ్ధిదారులకు 62 లక్షల రూపాయల విలువైన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

సంగారెడ్డి ఏప్రిల్ 28 (నేటి నిజం ప్రతినిధి) ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.

శుక్రవారం పటాన్చెరు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 62 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి పథకం ద్వారా మంజూరైన 62 లక్షల రూపాయల విలువైన చెక్కులను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద తల్లిదండ్రులకు ఆడపిల్లల పెళ్లి భారం కాకూడదన్న సమున్నత లక్ష్యంతో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు. అవినీతికి తావు లేకుండా పూర్తి పారదర్శకతతో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పీటీసీ సుప్రజా వెంకట్ రెడ్డి, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, తహసిల్దార్ పరమేశం, ఎంపిడిఓ బన్సిలాల్, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు వెంకట్ రెడ్డి, నారాయణరెడ్డి, రాజ్ కుమార్, కృష్ణ యాదవ్, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దశరథ రెడ్డి, వెంకట్ రెడ్డి, అష్టల్, అంతిరెడ్డి, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

మూడు రోజుల పర్యటనకు వచ్చిన బంగ్లాదేశ్ ఆర్మీ చీఫ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:జనరల్ ఎస్ ఎం షఫీయుద్దీన్ అహ్మద్, ఆర్మీ స్టాఫ్ చీఫ్, బంగ్లాదేశ్ ఆర్మీ 2023 ఏప్రిల్ 27 నుండి 29 వరకు మూడు రోజుల పర్యటన కోసం భారతదేశానికి వచ్చారు. ఈ పర్యటన సందర్భంగా, ఆయన భారతదేశ సీనియర్ సైనిక మరియు పౌర నాయకత్వాన్ని కలుసుకుంటున్నారు. ఆయన భారతదేశం బంగ్లాదేశ్ ల మధ్య రక్షణ సంబంధాలు మరింత మెరుగుపడడానికి మార్గాలను చర్చిస్తారు.

భారతదేశం మరియు బంగ్లాదేశ్ 1971 విముక్తి యుద్ధం సమయంలో సహకారం మరియు మద్దతు యొక్క చారిత్రక వారసత్వాన్ని గుర్తుచేసుకుంటాయి. రక్షణ రంగాల్లో క్రియాశీల సంబంధాలు సర్వీస్ చీఫ్‌ల స్థాయిలో ఉన్నత-స్థాయి చర్చలు, రక్షణ కార్యదర్శులు, ట్రైల ద్వారా ప్రారంభ వార్షిక రక్షణ సంభాషణలు సేవలు మరియు సేవా-నిర్దిష్ట సిబ్బంది చర్చలు ఈ పర్యటన లో భాగం. బంగ్లాదేశ్ ముక్తి జోధాలు మరియు భారతీయ యుద్ధ అనుభవజ్ఞుల సందర్శనలు ప్రతి సంవత్సరం డిసెంబర్‌లో ఢాకా మరియు కోల్‌కతాలో విజయ దినోత్సవ వేడుకలను జరుపుకుంటారు.

జనరల్ షఫీయుద్దీన్ అహ్మద్ 26 ఏప్రిల్ 2023 సాయంత్రం చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్‌ను కలిశారు.

బంగ్లాదేశ్ ఆర్మీ చీఫ్ తన పర్యటనను నేషనల్ వార్ మెమోరియల్ వద్ద పుష్పగుచ్ఛం ఉంచి భారత సాయుధ దళాలలో మరణించిన వీరులకు నివాళులు అర్పించడం ద్వారా ప్రారంభించారు. జనరల్‌కు సౌత్ బ్లాక్ లాన్స్‌లో గార్డ్ ఆఫ్ హానర్ అందించారు, ఆ తర్వాత ఆయన ఆర్మీ స్టాఫ్ చీఫ్ జనరల్ మనోజ్ పాండేను కలుసుకున్నారు. రెండు దేశాల మధ్య సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యంలో భాగంగా ఇంటర్‌ఆపరేబిలిటీ, శిక్షణ, ఉగ్రవాద వ్యతిరేక సహకారం మరియు మొత్తం ద్వైపాక్షిక సహకారాన్ని మెరుగుపరచడం మరియు బలోపేతం చేయడం వంటి వివిధ అంశాలపై ఆర్మీ చీఫ్‌లు చర్చించారు.

జనరల్ షఫీయుద్దీన్ అహ్మద్ తర్వాత జనరల్ అనిల్ చౌహాన్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్, అడ్మిరల్ ఖీ హరి కుమార్, చీఫ్ ఆఫ్ నేవల్ స్టాఫ్, ఎయిర్ మార్షల్ ఏ పీ సింగ్, వైస్ చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్, డిఫెన్స్ సెక్రటరీ మరియు విదేశాంగ కార్యదర్శిని కలిశారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ డిఫెన్స్ ప్రొడక్షన్ మరియు ఆర్మీ డిజైన్ బ్యూరో ద్వారా భారత స్వదేశీ రక్షణ పరికరాల తయారీ పర్యావరణ వ్యవస్థ గురించి కూడా ఆయనకు వివరించారు. సెంటర్ ఫర్ యునైటెడ్ నేషన్స్ పీస్ కీపింగ్ (అజఔఖఖ), భారతదేశం మరియు బంగ్లాదేశ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పీస్ సపోర్ట్ ఆపరేషన్స్ ట్రైనింగ్ (ఐఎఖూూ) మధ్య యూ ఎన్ శాంతి పరిరక్షక కార్యకలాపాలు మరియు శిక్షణా సహకారం కోసం "అమలుచేసే ఏర్పాటు" పర్యటన సందర్భంగా రెండు సైన్యాల మధ్య సంతకం చేశారు.

బంగ్లాదేశ్ ఆర్మీ చీఫ్ 29 ఏప్రిల్ 2023న ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీ, చెన్నైలో పాసింగ్ అవుట్ పరేడ్‌కు రివ్యూయింగ్ ఆఫీసర్. ఆయన ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీ మ్యూజియాన్ని సందర్శించి, పాసింగ్ అవుట్ కోర్సులోని క్యాడెట్‌లతో సంభాషిస్తారు.

చేతులకు, అప్పుడప్పుడు వణుకు వస్తూ ఉంటుందా!

-శరీరంలో రక్తపోటు పెరుగుదల సంకేతాలలో ఒకటి

హైదరాబాద్ ఏప్రిల్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్);శరీరంలో ఒక భాగమైన చేతులకు, అప్పుడప్పుడు వణుకు వస్తూ ఉంటుంది. వణుకుతున్న చేతులు అని కూడా పిలుస్తారు, ఈ వణుకు, పార్కిన్సన్స్ వ్యాధి, మల్టిపుల్ స్క్లెరోసిస్, హైపర్ థైరాయిడిజం, ఆందోళన, ఆల్కహాల్ వంటి వివిధ అంతర్లీన పరిస్థితుల లక్షణం కావచ్చు. ఈ ఆందోళన శరీరంలో రక్తపోటు పెరుగుదల సంకేతాలలో ఒకటి. దీనితో పాటు, శరీరానికి అడ్రినలిన్ సరఫరా పెరుగుతుంది, ఇది హృదయ స్పందనను వేగవంతం చేస్తుంది. కండరాలు వణుకుతాయి.

మద్యం మానేస్తే..

ఆల్కహాల్ మానేయడం వల్ల శరీరం ఆల్కహాల్ లేకపోవడాన్ని సర్దుబాటు చేస్తుంది, ముఖ్యంగా చేతుల్లో వణుకు కలిగిస్తుంది. ఇది ఆల్కహాల్ వ్యసనానికి సంకేతం కావచ్చు. ఆల్కహాల్ వాడకం ఆకస్మికంగా ఆపివేయబడినప్పుడు వణుకు, ఆందోళన, హైపర్యాక్టివిటీ , ఉపసంహరణ ఇతర సంకేతాలు సంభవించవచ్చు. ఎందుకంటే మెదడు ఇప్పటికీ అధిక నరాల కార్యకలాపాలను ఉత్పత్తి చేస్తూనే ఉంటుంది.

తక్కువ రక్తం చక్కెర

తక్కువ బ్లడ్ షుగర్, హైపోగ్లైకేమియా ముఖ్యంగా ఇన్సులిన్ లేదా కొన్ని మధుమేహం మందులు తీసుకునే మధుమేహం ఉన్నవారిలో. రక్తంలో చక్కెర స్థాయిలు లీటరుకు 4 మిల్లీమోల్స్ కంటే తక్కువగా ఉన్నప్పుడు ఇది సాధారణంగా జరుగుతుంది. ఆకలి అవుతుండటం, విపరీతమైన చెమటతో పాటు; వణుకు సంకేతాలుగా పనిచేస్తాయి. ఈ హైపోగ్లైసీమియా తీవ్రమైనపుడు ఒక వ్యక్తి స్పృహ కోల్పోయేలా చేస్తుంది.

హైపర్ థైరాయిడిజం..

హైపర్ థైరాయిడిజం అనేది థైరాయిడ్ హార్మోన్‌ను ఉత్పత్తి చేసే పరిస్థితి. హైపర్ థైరాయిడిజం లక్షణాలలో ఒకటి చేతులు వణుకు, ఇది చేతులు వేళ్లను ప్రభావితం చేస్తుంది. ఇది నాడీ సంబంధిత రుగ్మత, ఇది చేతులు, తల, వాయిస్ కొన్నిసార్లు ఇతర శరీర భాగాలను వణుకేలా చేస్తుంది. చేతులు వణుకడానికి ఇది చాలా సాధారణ కారణం, ముఖ్యంగా వృద్ధులలో. ఇది ఏ వయసులోనైనా సంభవించవచ్చు కానీ 40 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్నవారిలో సర్వసాధారణం.

పార్కిన్సన్స్ వ్యాధి

పార్కిన్సన్స్ వ్యాధి అనేది కదలికను ప్రభావితం చేసే నాడీ సంబంధిత రుగ్మత. పార్కిన్సన్స్ వ్యాధి ఈ లక్షణాలలో ఒకటి వణుకు ఒకటి.

మల్టిపుల్ స్క్లెరోసిస్

మల్టిపుల్ స్క్లెరోసిస్ అనేది దీర్ఘకాలిక స్వయం ప్రతిరక్షక రుగ్మత, ఇది కేంద్ర నాడీ వ్యవస్థను ప్రభావితం చేస్తుంది. మల్టిపుల్ స్క్లెరోసిస్ లక్షణాలలో ఒకటి వణుకు, ఇది కండరం అనంకల్పితంగా సంకోచించినప్పుడు అభివృద్ధి చెందుతుంది. ఎవరైనా చేతులు వణుకుతున్నట్లు లేదా ఏవైనా ఇతర లక్షణాలను ఎదుర్కొంటుంటే వైద్యుడిని సంప్రదించడం చాలా ముఖ్యం

బీసీఏఎస్ తన 37వ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంది

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:పౌర విమానయాన భద్రత కోసం జాతీయ నియంత్రణ సంస్థ అయిన బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ (బీ సీ ఏ ఎస్) ఈరోజు న్యూఢిల్లీలో తన 37వ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంది. రెండు రోజుల కార్యక్రమం ప్రారంభ సమావేశంలో, పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి, జనరల్ డాక్టర్ వి.కె. సింగ్ (రిటైర్డ్) వివిధ విభాగాల్లో ఉత్తమ స్క్రీనర్‌లుగా ఎంపికైన స్క్రీనర్‌లకు అవార్డులను అందజేశారు. 2022 గణతంత్ర దినోత్సవం సందర్భంగా విశిష్ట సేవలందించినందుకు రాష్ట్రపతి పోలీసు పతకం, 2023 గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతిభ కనబరిచినందుకు పోలీస్ మెడల్‌ను అందుకున్న బీసీఏఎస్ అధికారులకు మంత్రి అవార్డులను పంపిణీ చేశారు.

ప్రారంభోత్సవ సభలో మంత్రి ప్రసంగించారు. విమానయాన రంగంలో అత్యంత కీలకమైన అంశాలలో భద్రత ఒకటని, విమాన కార్యకలాపాలను సురక్షితంగా మరియు భద్రంగా ఉంచే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన నొక్కి చెప్పారు.

'విమానయాన ప్రయాణీకులందరికీ బీ సీ ఏ ఎస్ ఒక పెద్ద హామీ భద్రత భరోసాని ఇస్తుంది, కొత్త సాంకేతికతలవల్ల ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడానికి లబ్దిదారులు కఠినమైన ప్రామాణిక విధి విధానాలను అవలంబించాలి" అని ఆయన అన్నారు.

కార్యక్రమంలో ఎం ఓ సీ ఏ కార్యదర్శి శ్రీ రాజీవ్ బన్సాల్ కూడా ప్రసంగించారు. భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న పౌర విమానయాన పరిశ్రమ అని, ప్రపంచం విమానయాన రంగంలో అభివృద్ధి చెందాలంటే, అది భారతదేశం ఆధారపడి ఉంటుంది అని ఆయన అన్నారు.

రానున్న కాలంలో ప్రయాణికులకు మేలు చేకూర్చేందుకు విమానాశ్రయాల్లో మరిన్ని సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించనున్నట్లు ఆయన తెలిపారు.

శ్రీ జుల్ఫికర్ హసన్, డీ జీ, బీ సీ ఏ ఎస్ కూడా ప్రారంభ సభ లో ప్రసంగించారు. విమాన యానం ప్రమాద రహితం చేయడానికి బీ సీ ఏ ఎస్ పుట్టింది. సంస్థ ఇప్పుడు 20 ప్రాంతీయ కార్యాలయాలతో దేశవ్యాప్తంగా ఉనికిని కలిగి ఉంది.

1976 సెప్టెంబరు 10న ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానాన్ని హైజాక్ చేసిన నేపథ్యంలో ఏర్పాటైన పాండే కమిటీ సిఫార్సుపై 1978 జనవరిలో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (ఆఉఅం)లో ఒక విభాగంగా బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీని మొదట ఏర్పాటు చేశారు.

సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ విషయాలలో సిబ్బందిని సమన్వయం చేయడం, పర్యవేక్షించడం, తనిఖీ చేయడం మరియు శిక్షణ ఇవ్వడం ఈ విభాగం పాత్ర. జూన్ 1985లో జరిగిన కనిష్క విషాదానంతర పర్యవసానంగా పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 1987 ఏప్రిల్ 1న బీ సీ ఏ ఎస్ స్వతంత్ర విభాగంగా పునర్వ్యవస్థీకరించబడింది.

చట్టవిరుద్ధమైన చొరబాట్లు జోక్యానికి వ్యతిరేకంగా పౌర విమానయాన కార్యకలాపాలను రక్షించడం బీ సీ ఏ ఎస్ యొక్క లక్ష్యం. బ్యూరో భారతదేశం నుండి / భారతదేశం బయటకు నడిచే పౌర విమానాలకు సంబంధించి భద్రతా ప్రమాణాలను నిర్దేశించడానికి మరియు సాధారణ తనిఖీలు మరియు భద్రతా ఆడిట్‌ల ద్వారా వాటి అమలును నిర్ధారించడానికి బాధ్యత వహిస్తుంది.

గౌరవ వేతనం ఇచ్చే వరకు పోరాటం ఆగదు.. రేషన్ డీలర్లు

నిజామాబాద్, ఏప్రిల్ 28: రాష్ట్ర ప్రభుత్వం రేషన్ డీలర్లకు గౌరవ వేతనం అందించి, రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని రేషన్ డీలర్ల జేఏసీ చైర్మన్ నాయకోటి రాజు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిజామాబాద్ నగరంలోని బసవ గార్డెన్ లో రేషన్ డీలర్ల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి నామమాత్రపు కమిషన్ల స్థానంలో గౌరవ వేతనం సాధనకై జిల్లా అధ్యక్షుడు అతిమల నాగేష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రేషన్ డీలర్ల జేఏసీ చైర్మన్ నాయకోటి రాజు, జేఏసీ దొమ్మటి కన్వీనర్ రవీందర్, వైస్ చైర్మన్ కన్వీనర్ బత్తుల రమేష్, రాష్ట్ర జేఏసీ కోకన్వీనర్ మల్లికార్జున్, బీఆర్ఎస్ నాయకులు దండు శేఖర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ నాయికోటి రాజు మాట్లాడారు. తమిళనాడు, కేరళలో రేషన్ డీలర్లకు అక్కడి ప్రభుత్వం గౌరవ వేతనం అందిస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రేషన్ డీలర్లకు గౌరవ వేతనం ఎందుకు ఇవ్వరంటూ సీఎం కేసీఆర్ నీ ప్రశ్నించారు. అన్ని రాష్ట్రాల కంటే తెలంగాణ రాష్ట్రంలోని దేశం రేషన్ డీలర్లకు తక్కువ శాతం కమిషన్ ఇవ్వడంతో డీలర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రేషన్ డీలర్లు ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. మనలో మనం ఐక్యత లోపించడంతోనే మన హక్కులు సాధించలేక పోతున్నామని వాపోయారు. 2010 సంవత్సరంలో రేషన్ డీలర్లకు గౌరవ వేతనం అందించాలంటూ అప్పటి సీఎంకు వినతి పత్రం కూడా అందజేసినట్లు వెల్లడించారు.

రేషన్ డీలర్లకు ఒక భద్రత కావాలని ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం రేషన్ డీలర్లకు ఇచ్చే కమిషన్ స్థానంలో వయస్సుతో సంబంధం లేకుండా గౌరవ వేతనం సాధించే వరకు పోరాటం ఆగదని పేర్కొన్నారు. రేషన్ డీలర్లకు వయసుతో నిమిత్తం లేకుండా గౌరవ వేతనం అందించి, రేషన్ డీలర్ల సమస్యపై 21 డిమాండ్లతో ప్రభుత్వానికి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ప్రజాపంపిణీ వ్యవస్థలో రేషన్ డీలర్లపాత్ర కీలకమని తెలిపారు. రైస్ మిల్లర్లకు అన్ని విధాలుగా రాష్ట్ర ప్రభుత్వం సహాయ, సహకారాలు అందిస్తుందని, కానీ రేషన్ డీలర్ల సమస్యలను ఎందుకు పరిష్కరిస్తాలేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని లేనియెడల జూన్ 5 తర్వాత ప్రజలకు రేషన్ సరుకులు అందించకుండా తమ నిరసనను వ్యక్తం చేస్తూ జూన్ 5 తర్వాత సమ్మె చేపడుతామని హెచ్చరించారు. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి గౌరవ వేతనం అందించే వరకు మనం పోరాడుదామని పిలుపునిచ్చారు. అనంతరం ముఖ్య అతిథులను జిల్లా కార్యవర్గం, రేషన్ డీలర్ల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అతిమల నాగేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టి పార్థసారథి, గౌరవ అధ్యక్షులు గంగా కిషన్, నవిపేట అధ్యక్షులు సత్యనారాయణ, కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి శనీకర్ రావు, నాగం సురేందర్, పోల్కం గంగాకిషన్, శ్రీధర్, వజీర్, గౌరీ శెట్టి రాజన్న, అర్బన్ మండల్ ప్రవీణ్ యాదవ్, విక్కి, రూరల్ మండల్ రఘు జిల్లాలోని రేషన్ డీలర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అనంతపురం జిల్లా వైసీపీలో రెండు వర్గాల మధ్య వర్గపోరు

అనంతపురం ఏప్రిల్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: జిల్లాలోని శింగనమల వైసీపీలో రెండు వర్గాల మధ్య ఏర్పడిన వర్గపోరు ఉద్రిక్తతకు దారి తీసింది. అధికార పార్టీ సభ్యులు పరస్పరం ఘర్షణకు దిగారు. ఉపాధి పనుల విషయంలో ఈ గొడవ చోటుచేసుకుంది. శింగనమల నియోజకవర్గం యల్లనూరు మండలం దంతలపల్లిలో తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, బోగాతి నారాయణరెడ్డి వర్గీయుల మధ్య ఘర్షణ చెలరేగింది. ఉపాధి పనుల విషయంలో దంతలపల్లి వైసీపీలోని రెండు వర్గాలు వాగ్వాదానికి దిగారు. ఈ ఘర్షణలో తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అనుచరుడు బాల వెంకటరెడ్డి, బోగాతి నారాయణరెడ్డి వర్గీయుడు సర్పంచ్ మహేశ్వర్ రెడ్డి తీవ్రంగా గాయపడ్డారు. ఘర్షణపై ఇరువర్గాలు పోలీస్‌స్టేషన్‌లో ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకున్నారు. విషయం తెలిసిన తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి యల్లనూరు పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. యల్లనూరు మండలం లో కొంతమంది నాయకుల స్వార్థ ప్రయోజనాలు కోసం గ్రామాల్లో కక్షలు రేపుతున్నారని ఆయన మండిపడ్డారు. ఆటవిక రాజ్యం నడుస్తుందని... పుట్లూరు,యల్లనూరు మండలాలతో సంబంధాలు ఉన్నప్పటికీ జోక్యం చేసుకోవడం లేదని విమర్శించారు. అయినప్పటికీ వర్గ విభేదాలు సృష్టిస్తున్నారని... రాజకీయాలు శాశ్వతం కాదని స్పష్టం చేశారు. పోలీస్ స్టేషన్లు, ఎమ్మార్వో, ఎంపీడీవో కార్యాలయాల్లో నియంతల్లా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో వైసీపీ కార్యకర్తలకు న్యాయం జరగడం లేదన్నారు. దళిత మహిళ ఎంపీపీ అయినా కనీసం గౌరవించడం లేదని తెలిపారు. దంతలపల్లిలో ఫ్యాక్షన్ ప్రారంభమైతే కడప జిల్లా లింగాల, సింహాద్రిపురం మండలాలకు ఫ్యాక్షన్ చేరుతుందని కేతిరెడ్డి పెద్దిరెడ్డి వ్యాఖ్యలు చేశారు

బియ్యం నాణ్యమైనవిగా ఉండాలని, అందుకు తగు జాగ్రత్తలు పాటించాలి

మెదక్, ఏప్రిల్ 28: (నేటినిజం ప్రతినిధి):మండల స్థాయి స్టాక్ పాయింట్ నుండి చౌక ధర దుకాణాలకు సరఫరా చేసే బియ్యం నాణ్యమైనవిగా ఉండాలని, అందుకు తగు జాగ్రత్తలు పాటించాలని అదనపు కలెక్టర్ రమేష్ మండల స్థాయి గోదాము ఇంచార్జిలు, అధికారులకు సూచించారు.

శుక్రవారం తన ఛాంబర్ లో జిల్లా పౌర సరఫరా అధికారి శ్రీనివాస్ తో కలిసి మండల స్థాయి గోదాము ఇంచార్జిలు, పౌర సరఫరాల సిబ్బందితో సమీక్షిం చారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి నెలా రేషన్ షాపులకు బియ్యం కొత్త చేరవేసేలా జిల్లాలోని 7 మండల స్థాయి స్టాక్ పాయింట్ లలో నాణ్యమైన బియ్యాన్ని చక్కగా పేర్చాలని అన్నారు. ప్రతి రికార్డులు, అక్కౌంట్సు సక్రమంగా నిర్వహించా లని, నిల్వ ఉన్న స్టాకు కు రిజిస్టర్లకు ఎలాంటి తేడా రాకుండా చూడాలన్నా రు. ధాన్యం సేకరణ ముగిసే వరకు కొనుగోలుఈ కేంద్రాలలో గోనె సంచుల కొరత రాకుఅండా మానిటరింగ్ చేస్తూ అవసరం మేరకు రవాణా చేయు టకు సిద్ధం ఉండాలన్నారు.

జిల్లాలో ధాన్యం సేకరణ ముగిసే వరకు ఎవరికీ సెలవు లు మంజూరు చేయబడని రమేష్ స్పష్టం చేశారు.

రోడ్డు భద్రత నియమాల సమీక్ష

కామారెడ్డి జిల్లా 28 ఏప్రిల్ 23 (నేటి నిజం ప్రతినిధి)రహదారి భద్రత నియమాలు పాటించడం అందరి బాధ్యత అ

చిల్పూర్‌లో.. సీఎల్పీ నేత భట్టి ప్రజలతో రచ్చబండ

వరంగల్, ఏప్రిల్ 28పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చేస్తున్న సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చిల్పూర్ మండలం లింగంపల్లి గ్రామంలో ప్రజలతో రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కల్లుగీత కార్మికులు మాటూరి కిరణ్, తీగల గిరి మాట్లాడుతూ.. బెల్టుషాపులు, చీప్ లిక్కర్ తెచ్చి తమ పొట్ట కొడ్తుంది ఈ ప్రభుత్వం. తమ బతుకులు అగమవుతున్నాయి. తినేందుకు తిండి కూడా సంపాదించలేకపోతున్నాం. గీతం కార్మికులు మొత్తంగా చెట్లు ఎక్కడం బంద్ చేసే రోజులు వచ్చాయి. తాము చాలా కష్టాల్లో ఉన్నాము. తమకు ఇన్సూరెన్స్ కూడా కావాలని చెప్పారు. మట్టా అంజవ్వ మాట్లాడుతూ.. మా ఊరికి ఏమీ రావడం లేదు. ఎవరు వచ్చినా ఏమీ చేయడం లేదు.. కూలీ చేసుకుని బతుకుతున్నాం.. మేము బతికినా ఒక్కటే చచ్చినా ఒక్కటే.. ఫింఛన్లు కూడా ఇవ్వడం లేదు.. కనీసం వంద రోజులు పని ఇయ్యడం లేదు.. చేసిన పనికి బ్యాంకులో డబ్బులు వెయ్యడం లేదు. మేమెట్లా బతకాలని ఆవేదనగా చెప్పింది.

అనంతరం సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. పాదయాత్ర చేస్తున్న తమకు ఈ గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున వచ్చి సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ ప్రేమాభిమానాలను ఎప్పటికీ గుర్తుంచుకుంటాము. తాను ఆదిలాబాద్ అడవుల్లో ఆదివాసీలను, గిరిజనులను, బొగ్గుబాయిల్లో పనిచేస్తున్న కార్మికులను, కాకాతీయ విద్యార్థులను, వరంగల్-హన్మకొండ ప్రజలతో మాట్లాడుతూ ఇక్కడకు వచ్చాను. సాధ్యమైనంత వరకూ ప్రతిగ్రామంలో ప్రజలతో మాట్లాడుతున్నాను. దశాబ్దాల పోరాటాల తరువాత తెచ్చుకున్న తెలంగాణలో అందరికీ అన్నీ వస్తాయనుకున్నాం. కానీ ఎవ్వరికీ ఏమీ రావడం లేదని ప్రజలు ఆవేదనగా చెబుతున్నారు. తెచ్చుకున్న తెలంగాణలో నీళ్లు రావడం లేదు. నిధులు ప్రభుత్వ పెద్దలే దోచేస్తున్నారు. ఆత్మగౌరవం లేకుండా పోయింది. భూమిని పంచడం లేదు. నిరుపేదల జీవితాల్లో ఏ మాత్రం మార్పు రావడం లేదు. మిగులు బడ్జెట్ తో తెచ్చుకున్న రాష్ట్రం అప్పులపాలైందన్నారు. తెచ్చుకున్న తెలంగాణలోని రెండు నదుల్లో నీళ్లున్నాయి. సంపద ఉంది. అయినా మనకెందుకు ఏమీ రావడం లేదో ఒక్కసారి ప్రజలంతా ఆలోచన చేయాలన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్రావాళ్లు మనకు ఏమీరాకుండా అడ్డుకుంటున్నారని.. తెలంగాణ తెచ్చుకున్నామన్నారు. మన రాష్ట్రంలో మన పాలకులే మన ప్రజలకు ఏమీ రాకుండా ఇప్పుడు అడ్డుకుంటున్నారన్నారు. సంపద పంచబండడం లేదు. ప్రభుత్వ ఉద్యోగాలు రావడం లేదన్నారు. ప్రజల కోసం తెలంగాణ తెచ్చుకున్నాం కానీ.. పాలకుల కోసం.. మనందరి జీవితాల్లో మార్పు కోసం విద్యార్థులు అగ్నికి ఆహుతయ్యారన్నారు. బలిదానాలు చేశారు.. మనకు కావాల్సింది ప్రజా ప్రభుత్వం కానీ.. కుటుంబ దొరల ప్రభుత్వం కాదన్నారు. రాష్ట్ర సంపదను ప్రభుత్వ పెద్దలు వందికొక్కుల్లా మెక్కుతున్నారన్నారు.

మన సంపద మనకు పంచే ఇందిరమ్మ రాజ్యం కావాలన్నారు. ఇండ్లు లేని ప్రతి కుటుంబానికి ఇల్లు కట్టించే ప్రజా ప్రభుత్వం రావాలన్నారు. చెప్పిన ప్రతి మాటను తూచా తప్పకుండా పాటించే కాంగ్రెస్ పార్టీ నాయకులుగా చెబుతున్నామన్నారు.. వచ్చే ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేద కుటుంబానికి ఇల్లు కట్టుకునేందుకు రూ. 5 లక్షలు ఇస్తామన్నారు. కొత్త రేషన్ కార్డులు, బియ్యంతో పాటు 9 సరుకులు సంచిలో పెట్టి ఇస్తామన్నారు. వృద్ధులకు, వికలాంగులకు పింఛన్ ఇవ్వడంతో పాటు ఆరోగ్య శ్రీ కార్డు పరిధిని రూ. 5 లక్షలకు పెంచుతామన్నారు. చదువుకునే పిల్లలకు ఫీజు రీఎంబర్స్ మెంట్, వంట గ్యాస్ ను రూ.500 కే ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేయడంతో పాటు, రైతు కూలీలకు, భూమిలేని నిరుపేదలకు, వందరోజుల పనికి వెళ్లేవారికి ప్రతి ఏడాది కైలీ బంధు పేరుతో రూ. 12వేలు ఇస్తామన్నారు. మహిళా సాధికారత కోసం డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలు పెద్ద ఎత్తున ఇస్తామన్నారు. ఐకేపీ మహిళలకు వడ్డీ లేని రుణాలు పెద్ద ఎత్తున ఇస్తామన్నారు. గతంలో మాదిరిగానే ధాన్యాన్ని కల్లాల్లోనే కాటావేసి ఐకేపీ కేంద్రాల ద్వారా వెంటనే కొనుగోలు జరిపిస్తామన్నారు. జాబ్ కేలండర్ ఇవ్వడంతో పాటు.. ప్రశ్నాపత్రాలు లీకేజీ కాకుండా పరీక్షలు నిర్వహిస్తామన్నారు. నిరుద్యోగులు నిరుద్యోగ భృతి ఇవ్వడం జరుగుతుందన్నారు. కేజీ నుంచి పీజీ వరకూ ఉచిత నిర్బంధ ఇంగ్లీషు విద్యను అందిస్తామన్నారు. గోదావరి జలాలను వంటపొలాలకు మళ్లిస్తామన్నారు. రైతన్నల కాళ్లు కడుగుతామన్నారు. సామాజిక అభివృద్ధి సాధించి ఆత్మగౌరవంతో జీవించేలా తెలంగాణను నిర్మిస్తామన్నారు.

తెలంగాణాలో అన్ని స్థానాలకు శివసేన పార్టీ పోటీ

హైదరాబాద్ ఏప్రిల్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఆల్ ఇండియా శివసేన్ అధ్యక్షులు ఉదవ్ థాకర్ ను శివసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి ఏ సుదర్శన్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా తెలంగాణలో శివసేన పార్టీ అభివృద్ధి ,రానున్న ఎన్నికల్లో పోటీ చేయడం,పార్టీ విస్తరణ మొదలగు అంశాలపై చర్చించారు. రానున్న ఎన్నికల్లో పార్టీ పోటికి సంపూర్ణ మద్దతు మద్దతుప్రకటించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ తెలంగాణ లో రాబోయే అసెంబ్లీ ఎలక్షన్లో శివసేన అని స్థానాలకు పోటీ చేస్తుందని తెలిపారు. ముఖ్యంగా మహిళలకు తొలి ప్రాధాన్యతగా చేయిస్తా మన్నారు. బిజెపి చేసిన మోసానికి వాళ్ళు చేసిన పాపానికి బిజెపికి తగిన బుద్ధి చెప్తామన్నారు. అన్నం పెట్టిన దానికి వెన్నుపోటు పెట్టే రకం బిజెపి రాబోయే రోజులలో తెలంగాణలో శివసేన యువసేన మరియు కాంగారు సేన గట్టిగా పోటీ చేసి బిజెపికి బుద్ధి చెప్తాం హిందూ సామ్రాట్ శ్రీ బాల్ ఠాక్రే వెన్నుపోటు పొడిచిన బీజేపీకి బుద్ధి చేపుతామన్నారు.

ఉడాన్ పథకానికి ఆరు సంవత్సరాలు అయిన సందర్భంలో ఆ పథకం కార్యసాధనలను ప్రశంసించిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:'ఆరు సంవత్సరాల క్రితం శిమ్ లా ను దిల్లీ తో కలుపుతూ రీజినల్ కనెక్టివిటీ స్కిమ్ (ఆర్ సిఎన్) 'ఉడాన్' రెక్కలు తొడుక్కొంది' అంటూ పౌర విమానయాన మంత్రిత్వ శాఖ చేసిన ఒక ట్వీట్ కు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రతిస్పందించారు. ప్రస్తుతం 473 మార్గాలు మరియు 74 విమానాశ్రయాలు, హెలిపోర్టు లు మరియు వాటర్ ఎయర్ డ్రోమ్ లు భారతదేశం యొక్క పౌర విమాన యాన రంగాని కి మేలు మలుపు గా మారాయి. ట్వీట్ కు శ్రీ నరేంద్ర మోదీ జవాబిస్తూ, గడచిన తొమ్మిది సంవత్సరాలు భారతదేశం యొక్క విమానయాన రంగం లో మార్పు ను తీసుకు వచ్చినట్లు పేర్కొన్నారు. అప్పటికే పని చేస్తున్న విమానాశ్రయాల ను ఆధునికీకరించడమైందని, క్రొత్త గా విమానాశ్రయాల ను త్వరిత గతి న నిర్మించడమైందని, మరి ప్రజలు రికార్డు సంఖ్య లో విమాన ప్రయాణాలు చేస్తున్నారని కూడా శ్రీ నరేంద్ర మోదీ వివరించారు.

"గత తొమ్మిది సంవత్సరాలు భారతదేశం యొక్క విమానయాన రంగాని కి పరివర్తనకారి గా మారాయి. అప్పటికే కార్యకలాపాల ను నిర్వహిస్తున్న విమానాశ్రయాల ను ఆధునికీకరించడమైంది, క్రొత్త గా విమానాశ్రయాల ను శీఘ్ర గతి న నిర్మించడం జరిగింది; మరి ప్రజలు రికార్డు సంఖ్య లో విమానాల లో ప్రయాణిస్తున్నారు. వృద్ధి చెందినటు వంటి ఈ కనెక్టివిటీ వాణిజ్యాని కి మరియు పర్యటన రంగాని కి పెద్ద ప్రేరణ ను ప్రసాదించింది. ఎజఆంఔజీబి6" అని పేర్కొన్నారు.

జీపీఎఫ్ నిధులు ప్రభుత్వ బిక్ష కాదు.. అది ప్రభుత్వ ఉద్యోగుల సొమ్ము

-ఆ సొమ్మును ముట్టుకునే హక్కు ప్రభుత్వానికి లేదు

-ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కేఆర్ సూర్యనారాయణ

విజయవాడ ఏప్రిల్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూ స్): ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కేఆర్ సూర్యనారాయణ మరోసారి జగన్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. జీపీఎఫ్ నిధుల విడుదలపై సూర్యనారాయణ మాట్లాడుతూ.. జీపీఎఫ్ నిధుల విడుదల అనేది ప్రభుత్వ బిక్ష కాదని.. అది ప్రభుత్వ ఉద్యోగుల సొమ్ము అని స్పష్టం చేశారు. దానిని తిరిగి చెల్లించి ఏదో మేలు చేసినట్టుగా ఎలా చెప్పుకుంటారని ప్రశ్నించారు. అసలు ఆ సొమ్మును ముట్టుకునే హక్కు ప్రభుత్వానికి లేదన్నారు. ఉద్యోగుల జీత భత్యాలకు తగినట్టుగా కొంత సొమ్మును ఉద్యోగులు ప్రభుత్వం వద్దే దాచుకుంటున్నారని తెలిపారు. పబ్లిక్ ఖాతాలో జమ అయిన సొమ్మును వినియోగించుకునే హక్కు శాసనసభకు కూడా లేదని అన్నారు. ప్రభుత్వానిది ఒక బ్యాంకు నిర్వహించే పాత్ర మాత్రమే ఉంటుందని చెప్పారు. అలాంటిది ప్రభుత్వం ఉద్యోగులకు తెలియకుండా వారి ఖాతాల నుంచి ఎలా తేసేసుకుంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2022 మార్చి నెలలో ఉద్యోగుల ఖాతాల నుంచి వందల కోట్లు తీసేసుకున్నారని తెలిపారు. భారతీయ శిక్షా స్మృతి ప్రకారం ఇది నేరమని చెప్పుకొచ్చారు. దీనిపై అకౌంటెంట్ జనరల్‌ను కూడా కలిసి ఫిర్యాదు చేశామని తెలిపారు. 2022 జూన్‌లో ఏపీ ప్రభుత్వానికి ఫిర్యాదు చేశామని అన్నారు.

కొందరు ఉద్యోగ సంఘాల నేతలు జీపీఎఫ్ ఖాతాల నుంచి డబ్బులు తీసేయడం సాంకేతిక తప్పిదం అని చెప్పారన్నారు. వ్యక్తుల బ్యాంకు ఖాతాలను హ్యాక్ చేసి అందులోని సొమ్మును తేసేసుకోడం కూడా నేరమే అని అన్నారు. ప్రభుత్వం కూడా సాంకేతిక తప్పిదం అని చెప్పిందని గుర్తుచేశారు. ఈ వ్యవహారం పై విచారణ చేసి ఎవరిది తప్పిదం అని తేల్చారని ప్రశ్నించారు. ఇంకా ఆ నేరం అలాగే ఉందన్నారు. 66 వేల మంది ఉద్యోగుల ఖాతాల నుంచి రూ.486 కోట్లు ఏపీ ప్రభుత్వం తీసుకున్నట్టు కేంద్రం కూడా పార్లమెంటులో చెప్పిందన్నారు. ఉద్యోగుల జీపీఎఫ్ ఖాతాల నుంచి రూ.486 కోట్ల సొమ్మును తెలియకుండా తీసేసుకోడం దొంగతనం అవుతుందని వ్యాఖ్యానించారు. దీనిపై ఆర్థికశాఖలోని ఏ అధికారిపై చర్య తీసుకుంది.. అలాగే ట్రెజరీ డైరెక్టర్ విచారణ నివేదిక ఏమైందని ప్రశ్నించారు. జీపీఎఫ్ ఖాతాల నుంచి తీసుకున్న సొమ్ము మొత్తానికి వడ్డీతో సహా ఆర్థిక శాఖ కార్యదర్శిగా ఉన్న సత్యనారాయణ జీతం నుంచి రికవరీ చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మార్చి 2022 నాటికి జీపీఎఫ్ ఖాతాల్లో రూ.11 వేల కోట్ల మొత్తం ఉందని.. 2023 మార్చి నాటికి అది రూ.13 వేల కోట్లుగా ఉంటుందని అంచనా. గడచిన ఏడాదిలో ఉద్యోగ విరమణ చేయలేదన్నారు. ప్రభుత్వం ఆ సొమ్మును ఉద్యోగులకు తెలియకుండా తీసేసుకుంటున్నందున దానిపై ఉద్యోగులకు భయాందోళనలు కలుగుతున్నాయన్నారు. ఈ డిపాజిట్ సొమ్ముకు రక్షణ కల్పించాలని సీఎస్‌కు నివేదన ఇచ్చినట్లు చెప్పారు. ఈ సొమ్మును ప్రభుత్వం ఇతర అవసరాలకు వినియోగించకుండా చూసేలా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయనున్నట్లు కేఆర్ సూర్యనారాయణ పేర్కొన్నారు.

"గోషామహల్"లో రాజుకున్న రాజకీయం

-టీడీపీ వైపు రాజాసింగ్ చూపు
-సైకిల్ ఎక్కేందుకు చర్చలు
-ఇప్పటికే ముఖ్యనేతలతో భేటీ
-మూడు సీట్లు గెలిపిస్తానని ప్రతిపాదన
-బహిష్కరణ తర్వాత పట్టించుకోని బీజేపీ
-"గోషామహల్"లో రాజుకున్న రాజకీయం

హైదరాబాద్ ఏప్రిల్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);): ఎన్నికలు సమీపిస్తున్న వేళ నగర రాజకీయాల్లో సరికొత్త మార్పులు చోటుచేసుకుంటున్నాయి. గోషామహల్ నియోజవర్గంలో సైతం రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. బీజేపీ బహిష్కృత ఎమ్మెల్యే రాజాసింగ్ తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు వస్తున్న వార్తలు స్థానికంగా రాజకీయ వేడిని పెంచాయి. బీజేపీ నుంచి సస్పెండ్ చేసి ఆరు నెలలు దాటినా ఇప్పటికీ ఆ పార్టీ అధిష్ఠానం తనను పట్టించుకోకపోవడంతో పార్టీ మారే నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే ఆయన త్వరలో తనకు రాజకీయ భిక్ష పెట్టిన టీడీపీలో చేరేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు సమాచారం.

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడితో చర్చ

రాజాసింగ్ 2009లో తెలుగుదేశం పార్టీలో చేరి రాజకీయ రంగ ప్రవేశం చేశారు. మహానగర పాలక సంస్థ ఎన్నికల్లో టీడీపీ తరపున పోటీ చేసి 2009 నుంచి 2014 వరకు కార్పొరేటర్‌గా పనిచేశారు. అనంతరం బీజేపీలో చేరి 2014లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నుంచి గోషామహల్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి ముఖేష్‌గౌడ్‌పై 46,793 ఓట్ల మెజారిటీతో గెలిచి తొలిసారిగా అసెంబ్లీలో అడుగుపెట్టారు. 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ భారతీయ జనతా పార్టీ నుంచి పోటీ చేసి టీఆర్ఎస్ అభ్యర్థి ప్రేమ్‌సింగ్ రాథోడ్‌పై 17,734 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఓ వర్గంపై ఆయన చేసిన వ్యాఖ్యల కారణంగా ఆయన జైలుకు వెళ్లిన విషయం తెలిసిందే. దీంతో బీజేపీ అధిష్ఠానం ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. సస్పెండై ఆరు నెలలు అవుతున్నా సస్పెన్షన్ ఎత్తివేతపై బీజేపీ అధినాయకత్వం ఏ నిర్ణయం తీసుకోలేదు. దీంతో ఆయన తనకు రాజకీయ జీవితాన్ని ప్రసాదించిన తెలుగుదేశం పార్టీలో చేరేందుకు సిద్ధమైనట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలుస్తోంది. తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌ను ఆయన రెండు రోజుల క్రితం వ్యక్తిగతంగా కలిసి చర్చలు జరిపినట్లు సమాచారం. మరో రెండుమూడు రోజుల్లో రాజాసింగ్‌కు మార్గం సుగమం అవుతుందని, గోషామహాల్ నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో తన అనుచరులతో టీడీపీలో చేరేందుకు సన్నాహాలు చేసుకుంటున్నట్లు జోరుగా చర్చ సాగుతోంది.

మరో మూడు సీట్లు గెలిపిస్తా..

టీడీపీలో చేరిన తర్వాత గోషామహాల్ నియోజకవర్గంతోపాటు మరో మూడు స్థానాల్లో టీడీపీ అభ్యర్థులను గెలిపించేందుకు తన పూర్తి సహకారం అందిస్తానని రాజాసింగ్ పార్టీ అధినేతలకు హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇందుకు ఆ పార్టీ ముఖ్య నేత ఒకరు పార్టీ జాతీయ నాయకత్వంతో మాట్లాడి రెండుమూడు రోజుల్లో పార్టీలోకి ఆహ్వానించేలా ఏర్పాట్లు చేస్తామని చెప్పినట్లు రాజాసింగ్ అనుచరులు చర్చించుకోవడం ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది. టీడీపీ నుంచి రాజాసింగ్ బరిలోకి దిగితే బీజేపీ నుంచి బేగంబజార్ కార్పొరేటర్ శంకర్‌యాదవ్ లేదా మాజీ మంత్రి దివంగత నేత ముఖేష్‌గౌడ్ తనయుడు విక్రమ్ గౌడ్‌కు టికెట్ ఇచ్చే అవకాశాన్ని పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. రాజాసింగ్ టీడీపీలో చేరిన అనంతరం గోషామహాల్ నియోజకవర్గంలోని బీజేపీ ముఖ్య నేతలు, కార్యకర్తలు రాజాసింగ్ అనుచరులు ఎంతమంది ఆయనకు సహకరిస్తారనే దానిపై ఇప్పుడు చర్చ జరుగుతోంది.

తాజా నిర్ణయం కలిసొచ్చేనా?

టీడీపీ నుంచి గోషామహాల్ నియోజకవర్గంలో రాజాసింగ్ పోటీ చేయాలని సన్నాహాలు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో బీజేపీ, హిందూ సంస్థల్లో పనిచేస్తున్న వారు ఏమేరకు రాజాసింగ్‌కు సహకరిస్తారనేది కూడా కీలకంగా మారనుంది. రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఉన్న రాజాసింగ్ తన అనుచరులకు ఎలాంటి సహకారం అందించలేదనే ఆరోపణలు మూట కట్టుకున్నారు. బీజేపీయేతర పార్టీలోకి వెళితే వారు ఏమేరకు కలిసొస్తారు అన్నదానిపై కూడా అనుమానాలు లేకపోలేదు. ఆయన తన సొంతగూటి(టీడీపీ)లోకి చేరితే రాష్ట్రంలో ఆ పార్టీకి కూడా మైలేజీ పెరుగుతుందనే విషయంలో ఎలాంటి సందేహం లేదు. కొన్ని నియోజకవర్గాల్లో రాజాసింగ్ ప్రచారంతో బీజేపీ ఓటు బ్యాంకుపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంటుంది. ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, గోషామహాల్, ముషీరాబాద్ తదితర నియోజకవర్గల్లో గట్టి పోటీ ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

కేసీఆర్‌పై నమ్మకంతోనే బీఆర్ఎస్‌లో చేరికలు : ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

నిజామాబాద్, ఏప్రిల్ 28: ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ప్రజలకున్న నమ్మకంతోనే ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని పీయూసీ చైర్మన్, ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అన్నారు. ఆర్మూర్ నియోజక వర్గానికి చెందిన బీజేపీ నేతలు, కార్యకర్తలు శుక్రవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు 450 సంక్షేమ పథకాలు అందిస్తున్న కేసీఆర్ దేవుడని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను మూడోసారి గెలిపిస్తాయని ధీమాను వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలన నచ్చడం వల్లే తెలంగాణ తో పాటు దేశ వ్యాప్తంగా పార్టీలోకి వలసల వరద కొనసాగు తోందన్నారు. 65 లక్షల మందికి రైతు బంధు ఇస్తున్నారని, మిషన్ కాకతీయ ద్వారా చెరువులను బాగు చేశారని , మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి మంచి నీళ్లు ఇస్తున్నారని పేర్కొన్నారు.

సబ్బండవర్గాల అండదండలు గులాబీ జెండాకే ఉన్నాయన్నారు. బీఆర్ఎస్ గెలిస్తేనే దేశానికి భవిష్యత్తు ఉంటుందని, కాంగ్రెస్, బీజేపీలు దేశాన్ని పీడించే భూతాలుగా మారాయని ఆరోపించారు. దేశ సంపదను నరేంద్ర మోదీ ప్రోద్బలంతో ఆదానీ ఆవిరి చేస్తున్నాడని మండిపడ్డారు.

బీఆర్ఎస్‌లో చేరిన వారిలో..

ఆర్మూర్ నియోజకవర్గం బీజేపీకి చెందిన పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి వారికి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నికాల్‌పూర్ గ్రామ లిఫ్ట్ చైర్మన్, బీజేపీ సీనియర్ నాయకుడు జిలకర చిన్నయ్య తో పాటు వైస్ చైర్మన్ సాయిలు, లిఫ్ట్ డైరెక్టర్లు సుమన్, లంబడి గంగారం, శాల చిన్న ముత్తెన్న, సుంకరి పెద్ద చిన్నయ్య, పస్కా పెద్ద గంగాధర్, నాగరాజు, గొల్ల శ్రీకాంత్, తెనుగు చిన్న గంగారం, సంతోష్, బద్దం సాయి రెడ్డి తదితరులు బీఆర్ఎస్‌లో చేరిన వారిలో ఉన్నారు.

ఈ కార్యక్రమంలో నందిపేట్ మండల బీఆర్ఎస్ అధ్యక్షులు మచ్చర్ల సాగర్, నికాల్ పూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ డైరెక్టర్ వెల్మల్ రాజన్న, కేజీ సురేష్, బీ ఆర్ గంగాధర్ పాల్గొన్నారు.

పటాన్చెరులో గులాబి ప్రభంజనం....!!

-వేలాదిగా తరలివచ్చిన నాయకులు..కార్యకర్తలు
-కులం మతం వర్గం ప్రాంతం తేడా లేకుండా అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నాం.
-కార్యకర్తలే పార్టీకి బలం.. బలగం.
-పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

సంగారెడ్డి ఏప్రిల్ 28 (నేటి నిజం ప్రతినిధి)ప్రజా నాయకుడు పిలుపునిస్తే జన ప్రభంజనం ఎలా ఉంటుందో పటాన్చెరులో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధుల మహాసభ నిదర్శనంగా నిలిచింది.

పోరాడి సాధించుకున్న తెలంగాణను బంగారు తెలంగాణగా తీర్చిదిద్దుతున్న భారత రాష్ట్ర సమితి పార్టీ ప్రతినిధుల మహాసభకు వేదికగా నిలిచిన జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ గులాబీ ప్రభంజనం గా మారింది.

పల్లె పట్నం అని తేడా లేకుండా నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, మున్సిపాలిటీలు, కాలనీలలో పండగ వాతావరణం లో పటాకులు కాలుస్తూ గులాబీ జెండాలను ఎగురవేసి.. ర్యాలీలుగా బయలుదేరి జిఎంఆర్ సెంటర్లో ఏర్పాటు చేసిన ప్రతినిధుల మహాసభకు చేరుకున్నారు.

వేలాదిమంది కార్యకర్తల సమక్షంలో.. శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి, ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పార్టీ జెండాను ఎగరవేశారు.

అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ...లాటి దెబ్బలకు, నిర్బంధాలకు వెరవకుండా 14 ఏళ్ల పాటు సుదీర్ఘ పోరాటం చేసి సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని నేడు దేశానికి దిక్సూచిగా మార్చిన మహోన్నత నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో.. పటాన్చెరు నియోజకవర్గాన్ని అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాల అమలులో శ్రీ రాష్ట్రంలోని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు.

నాటి ప్రత్యేక తెలంగాణ పోరాటంలో.. నేడు బంగారు తెలంగాణ సాధనలో ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారదులుగా పనిచేస్తున్న కార్యకర్తలే బిఆర్ఎస్ పార్టీకి బలం బలగమన్నారు. మీరందరూ ఇచ్చిన సంపూర్ణ సహకారంతోనే తాను నియోజకవర్గాన్ని అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు.

కార్యకర్తల శ్రమ, నిజాయితీ, పట్టుదల మూలంగానే ప్రతి ఎన్నికల్లోను విజయ దుందుభి మోగిస్తున్నామని తెలిపారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా కార్యకర్తల కోసం రెండు లక్షల రూపాయల ప్రమాద బీమా అందించిన ఏకైక పార్టీ భారత రాష్ట్ర సమితి అని అన్నారు. కార్యకర్తలు రుణం ఎప్పటికీ తీర్చుకోలేనిదని అన్నారు.

గత ప్రభుత్వాల హాయంలో ఎటు చూసినా బీడు భూములు, రైతుల ఆత్మహత్యలు, పరిశ్రమల మూసివేతలు, చిమ్మ చీకట్లు, నెర్రలు బారిన పొలాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే వారిని.. నేడు సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఇంటింటికి రక్షిత మంచినీరు, వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్తు, మూడు షిఫ్టుల్లో పరిశ్రమల నిర్వహణ, ప్రతి పేదవాడి ముఖంలో చిరునవ్వులు, పెరిగిన భూముల ధరలు, కడుపు నిండా తిండి కంటి నిండా నిద్రతో ప్రతి తెలంగాణ బిడ్డ ఆనందంగా సంతోషంగా జీవిస్తున్నారని అన్నారు.

మినీ ఇండియా గా పేరొందిన పటాన్చెరు నియోజకవర్గంలోని అన్ని రాష్ట్రాల ప్రజలను గుండెల్లో పెట్టుకొని చూసుకోవడంతో పాటు.. ప్రతి ఒక్కరి అభివృద్ధి సంక్షేమమే కేంద్రంగా పనిచేస్తున్నామని తెలిపారు.

9 ఏళ్ల హయాంలో 8 వేల కోట్ల రూపాయలతో నియోజకవర్గాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్నామని తెలిపారు. అడిగిందే తడువుగా అభివృద్ధి కార్యక్రమాలకు కోట్ల రూపాయలు నిధులు వెచ్చిస్తూ.. పల్లెలను పట్నాలకు దీటుగా తీర్చిదిద్దామని తెలిపారు.

అవినీతికి తావు లేకుండా పూర్తి పారదర్శకతతో రాజకీయాలకు అతీతంగా పనులు చేపడుతున్నామని అన్నారు.

పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలన్న సమున్నత లక్ష్యంతో.. బస్తీ దవఖానాలు ఏర్పాటు చేయడంతో పాటు పటాన్చెరువు పట్టణంలో 300 కోట్ల రూపాయలతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం చేపట్టబోతున్నట్లు తెలిపారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతుబంధు, రైతు బీమా గృహలక్ష్మి, ఆరోగ్య లక్ష్మి, కెసిఆర్ కిట్, ఓవర్సీస్ స్కాలర్షిప్లు అందిస్తూ దేశానికి ఆదర్శంగా తెలంగాణ సంక్షేమ పథకాలు నిలుస్తున్నాయని అన్నారు.

ఒక వైపు అనునిత్యం అనుక్షణం ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి పనులు చేస్తుంటే.. మరోవైపు ప్రతిపక్ష పార్టీలు చిల్లర రాజకీయాలు చేస్తూ ఉనికి కోసం పోరాటం చేస్తున్నాయని ఎద్దేవా చేశారు..

గంగా జమున తేహజీబ్ సంస్కృతికి ప్రతీకగా నిలిచే తెలంగాణలో బిజెపి పార్టీ అధికారం కోసం మతతత్వ రాజకీయాలకు పాల్పడడం సిగ్గుచేటు అన్నారు.

దేశంలో రైతు సంక్షేమ ప్రభుత్వాన్ని అందించాల్సిన లక్ష్యంతోనే ముఖ్యమంత్రి కేసీఆర్ భారత రాష్ట్ర సమితి ప్రారంభించారని.. అబ్ కి బార్ కిసాన్ సర్కార్ రాబోతుందని అన్నారు.

ప్రజలు అన్నీ గమనిస్తున్నారని.. రాబోయే ఎన్నికల్లో ప్రతిపక్షాలకు చెంపపెట్టులా వారి డిపాజిట్లు గల్లంతయ్యేలా తీర్పును ఇవ్వబోతున్నార

ఓటమి నుంచి స్ఫూర్తి పొందడమే అసలైన గెలుపు : మంత్రి జగదీశ్

సూర్యాపేట, ఏప్రిల్ 28: జీవిత లక్ష్యం సాధించేంత వరకు యువత పట్టుదలతో ముందుకు సాగాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి పిలుపునిచ్చారు. పరీక్షలు, క్రీడల్లో గానీ ఓటమి పాలైతే నిరాశ చెందకుండా ఓటమి నుంచి స్ఫూర్తి పొందడమే అసలైన గెలుపునకు నాంది అని అన్నారు.

శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో అభ్యర్థులకు నిర్వహించిన ప్రేరణ కార్యక్రమంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. యువత నిరంతరం ఆశావాహులై ఉండాలని సూచించారు. ఆలోచనలలో పేదరికం వద్దని, యువత ఆలోచనలు గొప్పగా ఉండాలని అన్నారు. పనిచేసే లక్షణమే యువత కు గొప్ప ఆయుధమని పేర్కొన్నారు.

ఏ పని చేయకుండా ఉంటే దరిద్రమేనని వివరించారు. చదువు అంటే ఉద్యోగం అనే భావనను విడనాడాలని కోరారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో యువత క్రీడా స్ఫూర్తిని అలవర్చుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆదివారం కానిస్టేబుల్ రాత పరీక్షలకు వెళుతున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాజేంద్ర ప్రసాద్, అడిషనల్ కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ అధినేత చంద్రబాబు నివాసానికి రజినీకాంత్

అమరావతి ఏప్రిల్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: టీడీపీ అధినేత చంద్రబాబు నివాసానికి రజినీకాంత్ వెళ్లారు. ఈ సందర్భంగా రజినీకాంత్, ఎన్టీఆర్ కుటుంబసభ్యులకు చంద్రబాబు తేనీటి విందు ఇచ్చారు. ఈ ఏడాది ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించాలని నిర్ణయించారు. ఎన్టీఆర్ స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు తెలియజేసేలా ఓ సావనీర్‌ను తీసుకురానున్నారు. ఈ మేరకు టీడీ జనార్ధన్ నేతృత్వంలో సావనీర్ కమిటీ ఏర్పడింది. ఈ కమిటీ ఆధ్వర్యంలో సావనీర్‌ను తీసుకురావడంతో పాటు ఎన్టీఆర్ జీవితాన్ని సంపూర్ణంగా ఆవిష్కరించేలా ఓ వెబ్‌సైట్‌ను, యాప్‌ను కూడా తీసుకురానున్నారు. సావనీర్, వెబ్‌సైట్, యాప్ ఆవిష్కరణ కార్యక్రమాలను హైదరాబాద్‌లో నిర్వహించాలని నిర్ణయించారు. అదే సమయంలో ఎన్టీఆర్ ప్రసంగాలతో రెండు పుస్తకాలను కూడా తీసుకురానున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్‌పై తొలి పుస్తకం రాసిన సీనియర్ జర్నలిస్టు ఎన్.వెంకటనారాయణ కూడా పాల్గొననున్నారు. ఎన్టీఆర్ ఔన్నత్యాన్ని భవిష్యత్ తరాలకు తెలియజేయడమే లక్ష్యంగా ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలను నిర్వహించనున్నట్లు సావనీర్ కమిటీ చైర్మన్ టీడీ జనార్ధన్ తెలిపారు.

తక్షణం అంటే ఎన్ని నెలలు ముఖ్యమంత్రి గారు...!

- రోజులు గడుస్తున్నా రైతులకు అందని నష్టపరిహారం
- కల్లాల్లో ఉన్న ప్రతిగింజను కొనాల్సిందే
- పంటనష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు రూ.20వేలు చెల్లించాలి
- మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి డిమాండ్
- వేంసూరు మండలంలో వరిధాన్యం పరిశీలన

ఖమ్మం, ఏప్రిల్ 28: (నేటినిజం ప్రతినిధి): ముఖ్యమంత్రి కేసీఆర్ ఖమ్మం జిల్లాలో 45రోజుల క్రితం పర్యటించినప్పుడు పంట నష్టపోయిన మొక్కజొన్న రైతులకు తక్షణమే ఎకరాకు రూ.లక్ష చొప్పున ఇస్తానన్నారు.... కానీ నేటికీ ఆ పరిహారం అందిన పాపాన పోలేదు. అస్సలు తక్షణం అంటే ఎన్ని నెలలు ముఖ్యమంత్రి గారు...! ఆరునెలలా... తొమ్మిది నెలలా... సంవత్సరమా...! మీరే చెప్పండి అంటూ ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి కేసీఆర్ ను విమర్శించారు. వేంసూరు మండల పర్యటనలో భాగంగా భీమవరం, వెంకటాపురం, కల్లూరుగూడెం, చిన్నమల్లెల, కె.జి. మల్లెల గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న వరిధాన్యాన్ని పరిశీలించి మాట్లాడుతూ ఇటీవల కురిసిన అకాల వర్షాలకు వరి, మొక్కజొన్న, మామిడి, ఇతర కూరగాయల పంటలు ఆగమయ్యాయని విచారం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాలు ఉన్నప్పుడు రైతులకు న్యాయం జరిగేదని కానీ కేసీఆర్ ప్రభుత్వంలో అది కానరావడం లేదని విమర్శించారు. రైతు బంధు పేరుతో అరకొర డబ్బులు ఇస్తూ రైతన్నలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. రైతుల గోస, బాధ, ఆవేదన కేసీఆర్ కు అస్సలు పట్టడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ను తన ఇంట్లో సొమ్ము గానీ, బ్యాంకు అకౌంట్లో ఉన్న సొమ్ము గానీ రైతులకు ఇవ్వమని అడగటం లేదని ప్రజల సొమ్మునే వారికి నష్టపరిహారంగా ఇవ్వమని అడుగుతున్నట్లు పేర్కొన్నారు. తక్షణమే కల్లాల్లో ఉన్న ప్రతి వరి ధాన్యపు గింజను, మొక్కజొన్నను కొనుగోలు చేయాలన్నారు. అదేవిధంగా పంట నష్టపోయిన వరి, మొక్కజొన్న, మామిడి, ఇతర కూరగాయల రైతులకు ఎకరాకు రూ. 20వేల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. యుద్ధప్రతిపాదికన ఈ ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తిచేయాలన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట డీసీసీబీ మాజీ ఛైర్మన్ మువ్వా విజయబాబు, నారపోగు వెంకట్, అట్లూరి నత్యనారాయణ రెడ్డి తదితరులు ఉన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మల్లిబాబు యాదవ్

కామేపల్లి,ఏప్రిల్28(నేటినిజం ప్రతినిధి):కామేపల్లి మండలం నెమలిపురి తండాకి చెందిన సపావట్ దస్రు కుమారుడు వివాహానికి హాజరైన మేకల మల్లిబాబు యాదవ్(డిసీసీబీ-డైరెక్టర్,మాజీ జడ్పీటీసీ)నూతన వధూవరులను ఆశీర్వదించా రు.ఈ కార్యక్రమంలో పత్తే మహమ్మద్,గుగులోతు రమేష్,గుగులోత్ కిషన్, సపవట్ రమేష్,సపావట్ ఇస్రా,సపావట్ రాందాస్, సపావట్ బుచ్చ,రవి,ప్రేమ్ సింగ్ పాల్గొన్నారు.

దేశంలో ఎఫ్ఎమ్ కనెక్టివిటీని పెంచడం కోసం 91 కొత్త 100 వాట్‌ల ఎఫ్ఎమ్ ట్రాన్స్‌మిటర్‌లను ప్రారంభించిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:వంద వాట్ సామర్థ్యం కలిగిన 91 క్రొత్త ఎఫ్ఎమ్ ట్రాన్స్ మిటర్ లను ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజున వీడియో కాన్ఫరెన్సింగ్ మాధ్యం ద్వారా ప్రారంభించారు. ఈ ప్రారంభం దేశం లో రేడియో కనెక్టివిటీ ని మరింత పెంచుతుంది

సభికుల ను ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగిస్తూ, కార్యక్రమం లో అనేక మంది పద్మ పురస్కార గ్రహీతలు పాలుపంచుకోవడాన్ని గమనించి మరి వారి కి స్వాగత వచనాల ను పలికారు. ఆల్ ఇండియా రేడియో (ఆకాశవాణి) కాస్తా ఆల్ ఇండియా ఎఫ్ ఎమ్ గా మారే దిశ లో ఆకాశవాణి ద్వారా ఎఫ్ఎమ్ సేవ ల విస్తరణ లో ఒక ముఖ్యమైనటువంటి ముందడుగు ఈ రోజు న పడిందని ప్రధాన మంత్రి అన్నారు. ఆల్ ఇండియా రేడియో ద్వారా 91 ఎఫ్ఎమ్ ట్రాన్స్ మిటర్ లు ప్రారంభం కావడం 85 జిల్లాల కు మరియు దేశం లో రెండు కోట్ల మంది ప్రజల కు లభించినటువంటి ఒక కానుక అని ఆయన అన్నారు. ఒక రకం గా ఇది భారతదేశం లో ఉన్నటువంటి వైవిధ్యం మరియు వర్ణాల తాలూకు ఒక దృశ్యాన్ని పట్టి చూపుతోంది అనవచ్చు అని ప్రధాన మంత్రి అన్నారు. కొత్తగా 91 ఎఫ్ఎమ్ ట్రాన్స్ మిటర్ ల సేవల ను అందుకొనే జిల్లా లు మహత్త్వాకాంక్షయుక్త జిల్లాలు మరియు మహత్త్వాకాంక్షయుక్త బ్లాకులు అని ఆయన వెల్లడిస్తూ, ఈ మహత్తరమైన కార్యసాధన కు గాను ఆకాశవాణి కి అభినందనల ను తెలియ జేశారు. దీని ద్వారా చాలా ప్రయోజనాన్ని అందుకోనున్నటువంటి ఈశాన్య ప్రాంత పౌరుల కు కూడా ఆయన అభినందనల ను వ్యక్తం చేశారు.

తన తరం వారి కి రేడియో తో ఉన్న భావోద్వేగ పరమైనటువంటి బంధాన్ని గురించి ప్రధాన మంత్రి స్పష్టంచేశారు. త్వరలో జరుగనున్న 'మన్ కీ బాత్' (మనసు లో మాట' కార్యక్రమం) యొక్క వందో భాగాన్ని గురించి ప్రధాన మంత్రి ప్రస్తావిస్తూ, "నా వరకు అయితే, రేడియో తో నాకు ఒక ఆతిథేయి గా కూడా ను సంబంధం ఉండడం మరింత సంతోషాన్ని ఇస్తోంది" అన్నారు. "దేశ ప్రజల తో ఈ విధమైనటువంటి భావోద్వేగ భరిత బంధం కేవలం రేడియో ద్వారానే సాధ్యమైంది. దీని ద్వారా, నేను దేశం యొక్క శక్తి తో, దేశ ప్రజల లోని కర్తవ్యం తాలూకు సామూహిక శక్తి తో ముడిపడి ఉంటున్నాను." అని ఆయన అన్నారు.

ఈశాన్య ప్రాంతంలో శాంతి కి మరియు ప్రగతికి చాలా చక్కనైన కబురు: ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:చిరకాలిక శాంతి కోసం ఉద్దేశించినటువంటి ఒక శాంతి ఒప్పందం పైన అసమ్ ప్రభుత్వం మరియు దిమాస నేషనల్ లిబరేషన్ ఆర్మీ సంతకాలు చేశాయి.

హోం శాఖ కేంద్ర మంత్రి శ్రీ అమిత్ శాహ్ ట్వీట్ కు ప్రధాన మంత్రి సమాధానాన్ని ఇస్తూ,"ఈశాన్య ప్రాంతం లో శాంతి కి మరియు ప్రగతి కి చాలా చక్కనైనటువంటి కబురు." అని ఒక ట్వీట్ లో పేర్కొన్నారు.

ఇదే అంశాన్ని ఆయన మరింత విపులం గా వివరిస్తూ, స్వచ్ఛ భారత్, బేటీ బచావో బేటీ పఢావో, ఇంకా హర్ ఘర్ తిరంగా ల వంటి కార్యక్రమాల ఉదాహరణల ను ఇచ్చారు. ఈ కార్యక్రమాలు 'మన్ కీ బాత్' ('మనసు లో మాట' కార్యక్రమం) ద్వారా ప్రజా ఉద్యమాలు గా మారాయి అని ఆయన అన్నారు. "ఈ కారణం గా, ఒక రకం గా చెప్పాలంటే మీ ఆకాశవాణి బృందం లో ఓ భాగం గా నేను మారిపోయాను." అని ప్రధాన మంత్రి అన్నారు.

91 ఎఫ్ఎమ్ ట్రాన్స్ మిటర్ ల ప్రారంభం అనేది ఇంతవరకు ఆ సదుపాయాని కి నోచుకోనటువంటి నిరాదరణ కు గురైన వర్గాల వారి కి ప్రభుత్వం ప్రాధాన్యాన్ని ఇస్తూ అమలు పరుస్తున్న విధానాల ను మరింత ముందుకు తీసుకు పోతుంది అని ప్రధాన మంత్రి అన్నారు. "ఎవరైతే ఇంతకాలం సమాజాని కి దూరం గా ఉండిపోయారన్న భావన లో ఉన్నారో వారు ఇక మరింత విశాలమైన స్థాయి లో సంధానం అయ్యేందుకు ఒక అవకాశాన్ని దక్కించుకొంటారు." అని ప్రధాన మంత్రి అన్నారు. ఎఫ్ఎమ్ ట్రాన్స్ మిటర్ ల తాలూకు లాభాల ను గురించి ప్రధాన మంత్రి ఒకటొకటి గా చెప్తూ, ముఖ్యమైన సమాచారాన్ని సకాలం లో ప్రసారం చేయడం, సాముదాయిక నిర్మాణ సంబంధి ప్రయాస లు, వ్యావసాయిక అభ్యాసాల కు సంబంధించినటువంటి వాతావరణం తాలూకు తాజా కబురులు, రైతుల కు ఆహారం మరియు కాయగూరల ధర ల సంబంధి సమాచారం, వ్యవసాయం లో రసాయనిక పదార్థాల వినియోగం ద్వారా వాటిల్లే నష్టాల గురించిన చర్చలు, వ్యవసాయానికై ఆధునిక యంత్ర సామగ్రి ని అంతా కలసి ఒక చోటు కు చేర్చుకొని వంతుల వారీ గా వినియోగించుకొంటూ తద్వారా లాభపడడం, బజారు కు సంబంధించిన నూతన అభ్యాసాల ను గురించి మహిళా స్వయం సహాయ సమూహాల కు తెలియ జేయడం, ఏదైనా ప్రాకృతిక విపత్తు సంభవించిన కాలాల్లో యావత్తు సముదాయాని కి సహాయాన్ని అందించడం వంటి అంశాల ను ప్రస్తావించారు. ఎఫ్ఎమ్ కు ఉన్న సమాచారం, విజ్ఞానం సంబంధి విలువ ను గురించి కూడా ఆయన వివరించారు.

సాంకేతిక విజ్ఞానాన్ని ప్రజాస్వామీకరించడం కోసం ప్రభుత్వం అదే పని గా పాటుపడుతోందని ప్రధాన మంత్రి అన్నారు. "భారతదేశం తన పూర్తి సామర్థ్యం మేరకు వృద్ధి చెందాలి అంటే గనక దేశం లో ఏ పౌరుడు ఏ పౌరురాలు తనకు అవకాశాలు కొరవడ్డాయని తలచనే తలచ కూడదు." అని ప్రధాన మంత్రి అన్నారు. దీనికి గాను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందరి అందుబాటు లోకి తీసుకు రావడం, అదీ తక్కువ ఖర్చు లో లభ్యం అయ్యేటట్లు చూడడం ముఖ్యమని ఆయన అన్నారు. అన్ని పల్లెల కు ఆప్టికల్ ఫైబర్ మరియు అత్యంత చౌక గా డేటా లభిస్తూ ఉండడం సమాచార లభ్యత ను సరళతరం చేసివేసినట్లు ప్రధాన మంత్రి వివరించారు. ఇది గ్రామాల లో డిజిటల్ ఆంట్రప్రన్యోర్ శిప్ కు ఒక సరిక్రొత్త గతి ని జోడించిందని ఆయన అన్నారు. అదే విధం గా, యుపిఐ అనేది బ్యాంకింగ్ సేవల ను చిన్న వ్యాపార సంస్థల కు మరియు వీధుల లో తిరుగుతూ సరకుల ను విక్రయించే వ్యాపారుల కు అందుబాటు లోకి తీసుకు రావడం లో సహాయకారి గా నిలచిందని ఆయన వివరించారు.

గడచిన కొన్ని సంవత్సరాలు గా దేశం లో చోటు చేసుకొంటున్న సాంకేతిక విజ్ఞాన సంబంధి క్రాంతి అనేది రేడియో ను ప్రత్యేకించి ఎఫ్ఎమ్ ప్రసారాల కు ఒక కొత్త స్వరూపాన్ని ఇచ్చిందని ప్రధాన మంత్రి నొక్కిపలికారు. ఇంటర్ నెట్ వృద్ధి ని గురించి ప్రధాన మంత్రి చెప్తూ, రేడియో మాధ్యం అనేది పాడ్ కాస్ట్ స్, ఇంకా ఆన్ లైన్ ఎఫ్ఎమ్ వంటి సరిక్రొత్త మార్గాల లో ముందుకు వచ్చిందని తెలియ జేశారు. "డిజిటల్ ఇండియా అనేది రేడియో కు క్రొత్త శ్రోతల ను ఇవ్వడం ఒక్కటే కాకుండా, ఒక వినూత్నమైన ఆలోచన ప్రక్రియ ను కూడా అందించింది." అని ప్రధాన మంత్రి అన్నారు. అదే విధమైనటువంటి విప్లవాన్ని ప్రతి ఒక్క ప్రసార మాధ్యం లో చూడవచ్చును అని ఆయన అన్నారు. దేశం లో అతి పెద్దది అయినటువంటి డిటిహెచ్ ప్లాట్ ఫార్మ్.. అదే డిడి ఫ్రీ డిష్ యొక్క సేవల ను నాలుగు కోట్ల ముప్పయ్ లక్షల ఇళ్ళ కు అందజేయడం జరిగిందన్నారు. దీని లో భాగం గా, ప్రవంచాని కి చెందిన సమాచారాన్ని కోట్ల కొద్దీ గ్రామీణ కుటుంబాల ఇళ్ళ ముంగిట కు, మరి అలాగే సరిహద్దు ను ఆనుకొని ఉన్నటువంటి ప్రాంతాల కు వాస్తవ కాల ప్రాతిపదిక న చేరవేయడం జరుగుతోందని ఆయన వెల్లడించారు. దశాబ్దాల తరబడి నిరాదరణ కు లోనవుతూ వచ్చిన సమాజం లోని కొన్ని వర్గాల వారి కి విద్య మరియు వినోదం అందుబాటు లోకి వస్తున్నాయని కూడా ఆయన వివరించారు. "ఇది సమాజం లో భిన్న వర్గాల మధ్య అసమానత ను తొలగించడం లో మరియు ప్రతి ఒక్కరి కి నాణ్యమైనటువంటి సమాచారాన్ని ఇవ్వడం లో దోహదం చేసింది'' అని ప్రధాన మంత్రి అన్నారు. డిటిహెచ్ చానల్స్ లో వేరు వేరు విధాలైన విద్య పాఠ్య క్రమాలు లభ్యం అవుతున్నాయి.. తత్ఫలితం గా ఒక విశ్వవిద్యాలయం కంటే అధికం అయినటువంటి జ్ఞానం నేరు గా గృహాల కు చేరుతోందని ఆయన తెలిపారు. అది దేశం లో కోట్ల కొద్దీ విద్యార్థుల కు ఎంతో సహాయకారి గా మారింది, ప్రత్యేకించి కరోనా కాలం లో ఈ ప్రయోజనం సమకూరింది అని ప్రధాన మంత్రి తెలిపారు. "అది డిటిహెచ్ కావచ్చు లేదా ఎఫ్ఎమ్ రేడియో కావచ్చు, ఈ శక్తి ఏదైతే ఉందో, అది మనకు భావి భారతదేశం లోకి తొంగి చూసేందుకు ఒక కిటికీ ని అందుబాటు లోకి తీసుకు వస్తోంది. ఆ భవిష్యత్తు కోసం మనల ను మనం సిద్ధంపరచుకోవాలి" అని శ్రీ నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు.

భాషా పరమైన భిన్నత్వ పార్శ్వాన్ని గురించి ప్రధాన మంత్రి ప్రస్తావిస్తూ, ఎఫ్ఎమ్ ప్రసారం అన్ని భాషల లోను, ప్రత్యేకించి 27 మాండలికాల తో కూడిన ప్రాంతాల లో జరగుతుందని తెలియ జేశారు. "ఈ కనెక్టివిటీ కేవలం ప్రసార సాధనాల ను కలపడం కాకుండా, ప్రజల ను కూడా ను సన్నిహితం చేసి వేస్తుంది. ఇది ఈ ప్రభుత్వం యొక్క పని సంస్కృతి కి అద్దం పడుతుంది" అని ప్రధాన మంత్రి అన్నారు. సామాజిక సంధానం దానితో పాటే భౌతిక సంధానం.. ఈ రెండిటి ని ప్రోత్సహించడాన్ని గురించి ప్రధాన మంత్రి ప్రత్యేకం గా వివరించారు. "మా ప్రభుత్వం సాంస్కృతిక సంధానాన్ని మరియు మేధోపరమైన సంధానాన్ని సైతం పటిష్ట పరుస్తోంది" అని ప్రధాన మంత్రి అన్నారు. ఈ సంగతి ని సిసలైన వీరుల ను గౌరవించడం ద్వారా పద్మ పురస్కారాల ను మరియు ఇతర పురస్కారాల ను నిజంగా ప్రజల కు సంబంధించినటువంటి పురస్కారాలు గా మార్చివేసిన ఉదాహరణ తో ఆయన వివరించారు. "మునుపటి వలె కాక, ప్రస్తుతం సిఫారసుల పైన ఆధారపడడానికి బదులు పద్మ పురస్కారాల ను దేశ ప్రజల కు మరియు సమాజాని కి చేస్తున్న సేవల కు గాను ప్రదానం చేయడం జరుగుతోంది" అని ఆయన అన్నారు.

దేశం లోని వేరు వేరు ప్రాంతాల లో ధార్మిక స్థలాల పునరుద్ధరణ అనంతరం పర్యటక రంగం ఒక ఉత్తేజాన్ని అందుకొంది అనే విషయాన్ని ప్రధాన మంత్రి తెలియ జేస్తూ, పర్యటక ప్రదేశాల ను దర్శించే ప్రజల సంఖ్య పెరుగుతూ ఉండడం దేశం లో సాంస్కృతిక సంధానం వృద్ధి చెందుతోందనడానికి ఒక రుజువు గా ఉందని పేర్కొన్నారు. ఆదివాసి స్వాతంత్ర్య సమరయోధుల కు సంబంధించినటువంటి వస్తు సంగ్రహాలయం, పిఎమ్ సంగ్రహాలయం మరియు జాతీయ యుద్ధ స్మారకం, బాబాసాహెబ్ అమ్బేడ్ కర్ తో ముడిపడ్డ పంచ్ తీర్థ్ ల గురించి ఆయన ఉదాహరణలిచ్చారు. ఆ తరహా కార్యక్రమాలు దేశం లో మేధో సంబంధమైనటువంటి మరియు భావోద్వేగ పరమైనటువంటి సంధానాని కి ఒక కొత్త పరిమాణాన్ని జోడించాయి అని ఆయన అన్నారు.

ఆకాశవాణి వంటి కమ్యూనికేశన్ చానల్స్ అన్నింటి దృష్టి కోణాన్ని మరియు మిశన్ ను గురించి ప్రధాన మంత్రి ఉద్ఘాటిస్తూ, కనెక్టివిటీ అనేది అది ఏ రూపం లో ఉన్నప్పటికీ, దేశాన్ని మరియు దేశం లోని 140 కోట్ల మంది పౌరుల ను కలపడమే దాని ప్రయోజనం కావాలి అన్నారు. ఈ దృష్టికోణం తో సంబంధి వర్గాల వారంతా ముందుకు సాగిపోవడాన్ని కొనసాగిస్తారని, అదే జరిగి నిరంతర చర్చ మాధ్యం ద్వారా దేశం బలపడుతుంది అనేటటువంటి విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు.

దేశం లో ఎఫ్ఎమ్ కనెక్టివిటీ ని పెంచడాని కి ప్రభుత్వం కంకణం కట్టుకొంది. ఈ ప్రయాస లో భాగం గా, దేశం లో 18 రాష్ట్రాల మరియు 2 కేంద్రపాలిత ప్రాంతాల పరిధి లో గల 84 జిల్లాల లో ఒక్కొక్కటీ 100 వాట్ సామర్థ్యం కలిగిన 91 ఎఫ్ఎమ్ ట్రాన్స్ మిటర్ ల ను కొత్త గా స్థాపించడమైంది. మహత్వాకాంక్ష యుక్త జిల్లాల లో మరియు సరిహద్దు ప్రాంతాల లో సేవల ను పెంచడం పై ఈ విస్తరణ కార్యక్రమం లో ప్రధానం గా శ్రద్ధ తీసుకోవడం జరిగింది. ఎఫ్ఎమ్ ప్రసారాల కవరేజీ ని బిహార్, ఝార్ ఖండ్, ఒడిశా, పశ్చిమ బంగాల్, అసమ్, మేఘాలయ, నాగాలాండ్, హరియాణా, రాజస్థాన్, ఉత్తర్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, ఆంధ్ర ప్రదేశ్, కేరళ, తెలంగాణ, ఛత్తీస్ గఢ్, గుజరాత్, మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర ల లోను, కేంద్రపాలిత ప్రాంతాలు లద్దాఖ్, ఇంకా అండమాన్ మరియు నికోబార్ దీవుల లో ను విస్తరించడమైంది. ఆకాశవాణి ఎఫ్ఎమ్ సేవ ల పరం గా ఈ విస్తరణ తో ఇంతవరకు రేడియో మాధ్యం లభ్యం కాకుండా ఉన్నటువంటి రెండు కోట్ల మంది కి ఈ తరహా సేవ ఇకమీదట అందుబాటు లోకి వచ్చింది. ఇది దాదాపు గా 35,000 చదరపు కిలో మీటర్ ల కు పైగా ప్రాంతం లో ఈ విధమైనటువంటి సేవల ను విస్తరింప చేయనుంది.

స్టేషన్ బేల్ వ్యవస్థను రద్దు చేయాలి: రాజ్యసభ సబ్యులు కృష్ణయ్య

-రాష్ట్ర బీసీ న్యాయవాదుల సదస్సుపోస్టర్ ఆవిష్కరణ

హైదరాబాద్ ఏప్రిల్ 22 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); సామాజిక న్యాయసాధనకై ఈనెల 30న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించ తలపెట్టిన బిసి న్యాయవాదుల సదస్సు నుజయప్రదం చేయాలని రాజ్యసభ సబ్యులు సీనియర్ అడ్వకేట్ ఆర్. కృష్ణయ్య పిలుపు నిచ్చారు.ఈ మేరకు శుక్రవారం కాచిగూడలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ సామాజిక న్యాయసాధనకై బిసి అడ్వకేట్ చేస్తున్న పోరాటాలు అనివార్యమన్నారు. సామాజిక న్యాయసాధనకై పోరాటం చేస్తున్న న్యాయవాదులకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సముచిత స్థానం కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.హైకోర్టు,సుప్రీంకోర్టు జడ్జిల నియమకాలలో బిసి/ఎస్సి/ఎస్టి లకు జనాభా ప్రకారం రిజర్వేషన్ కోటా ప్రవేశపెట్టాలని, అలాగే జూనియర్ బిసి అడ్వకేట్ కు నెలకు 20 వేల స్టైఫండ్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. చాలిచాలని సంపాదనతో జీవితాలను వెల్ల దీసే ప్రతి అడ్వకేట్ కు 250 గజాల ప్రభుత్వ స్థలం, ఇళ్ళ పట్టాలు మంజూరు చేయాలని కోరారు. అడ్వకేట్స్ అందరికీ, కుటుంబ సభ్యులతో ఇన్సూరెన్స్ వర్తింప చేయాలని కోరారు. ఇటీవల తెలంగాణా రాష్ట్రము లో న్యాయవాదుల పై దాడులు,హత్యలు పెరిగి పోతున్నయని కృష్ణయ్య ఆందోళన వ్యక్తం చేసారు.బయట దాడులతో పాటి ఏకంగా కోర్ట్ ఆవరనలోనే లాయర్లపై దాడులు జరుగటం శోచనీయమన్నారు.చట్టం ఉన్నత వర్గాలకు చుట్టంగా మారిందని ఆరోపించారు.న్యాయవ్యవస్థకు స్వయం ప్రతిపత్తి ఉన్నపుడే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. గతం తో పోల్చితే నేటి రాజకీయాలు బ్రస్టు పట్టి పోయాయన్నారు.రౌడీలు,గుండాలు,భూకబ్జాదారులు,రియలేస్టేట్ మాఫియా రాజ్యమేలుతుందని,వీరిని అరికట్టాలంటే మేధావులు, లాయర్లు రాజకీయాల్లోకి రావాలని కృష్ణయ్య పిలుపు నిచ్చారు.స్టేషన్ బేల్ ల మూలంగా హత్యలు, దోపిడిలు, గుడాలు యదేచ్చగా గంటలో బయటికి వస్తున్నారని,వెంటనే స్టేషన్ బేల్ వ్యవస్తను రద్దు చేయాలని కృష్ణయ్య డిమాండ్ చేసారు.

న్యాయవాదుల సమన్వయ పరిష్కారం పార్లమెంట్లో చర్చిస్తానని తెలిపారు. అనంతరం ప్రదాన కార్యదర్శి బత్తులకృష్ణ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ లో మాదిరిగా తెలంగాణలో కూడా రాయితీలు కల్పించాలని కోరారు. డాక్టర్స్ మాదిరిగా లాయర్లకు కుడా రక్షణ చట్టం తీసుక రావాలని డిమాండ్ చేసారు..ఈ నెల 30న జరిగే మహా సభకు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అన్ని కోర్టులలో ప్రాక్టీస్ చేసే బిసి అడ్వకేట్స్ పాల్గొనాలని కృష్ణయ్య పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా30న జరిగే మహా సభ పోస్టర్ ను తెలంగాణా బిసి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ యాదవ్,ప్రదాన కార్యదర్శి బత్తులకృష్ణ, నాగేశ్వరరావు, సంఘమేశ్వర్,పిట్టల మనోహర్ తదితరులు పాల్గొన్నారు .

పలు దేశాలకు వ్యాక్సిన్ అందించిన ఘనత ప్రధానిదే- కేంద్రమంత్రి పురుషోత్తం రూపాల

నిజామాబాద్, ఏప్రిల్ 28:కామారెడ్డి జిల్లాలోని జుక్కల్ నియోజకవర్గంలోని బిచ్కుంద మండలంలో కేంద్ర పశుసంవర్ధక శాఖ మంత్రి పురుషోత్తం రూపాల పర్యటించారు. బిచ్కుంద మటమ్ లోకి వెళ్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మతాధిపతి సోమయప్ప మహారాజు కేంద్రమంత్రికి ఘన స్వాగతం పలికారు. అంతకుముంద కేంద్ర మంత్రికి బిజెపి నాయకులు కామారెడ్డి జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షురాలు అరుణతార ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి సన్మానించారు. పార్లమెంటు ప్రభాస్ యోజన కార్యక్రమంలో భాగంగా కేంద్రమంత్రి జుక్కల్ నియోజకవర్గం రావడం జరిగింది.

ఈ ప్రాంతంలో వడగండ్ల వానకు పంట నష్టం జరిగిన నివేదికను కేంద్ర ప్రభుత్వానికి అందజేస్తానని ఆయన అన్నారు. ఇతర దేశాలలో ప్రధానమంత్రి మోడీని చూసి ఆశ్చర్యపోతున్నారని ఆయన అన్నారు. టెక్నాలజీలు, ఇతర దేశాల నుంచి గతంలో అప్పు తెచ్చుకొని వ్యాక్సిన్స్ లాంటి ఆరోగ్యపరంగా గతంలో ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకొని వారని ప్రధానమంత్రి మోడీ వచ్చిన తర్వాత మన భారతదేశానికి ఇతర దేశస్తులు వ్యాక్సిన్స్ ఇతర పదార్థాలను మనం ఇస్తున్నామంటూ ప్రపంచ దేశాల్లోకెల్లా గర్వకారణం అంటూ ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని పార్టీ కార్యకర్తలు జూకల్ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ శ్రీధర్ కులకర్ణి, ఇతర మండల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

గోడపత్రికను ఆవిష్కరించిన బిఎస్పీ నేతలు

- తెలంగాణ భరోసా సభను విజయవంతం చేయాలి

ఖమ్మం, ఏప్రిల్ 28: (నేటినిజం ప్రతినిధి): బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మే7న హైదరాబాదులో జరిగే తెలంగాణ భరోసా సభ గోడ పత్రికలను ఆవిష్కరించిన బీఎస్పీ నాయకులు తెలంగాణ భరోసా సభను విజయవంతం చేయవలసిందిగా బిఎస్పి నాయకులకు కాన్సిరాం, మాయావతి, ఆర్ఎస్పి అభిమానులకు అందరికీ ఇదే బహుజన్ సమాజ్ పార్టీ ఖమ్మం జిల్లా వారి ఆహ్వానం పేరుపేరునా ప్రతి ఒక్కరి ఇంటికి వచ్చి అందరిని కలిసి ఈ సభ విజయవంతం చేయడానికి ఆహ్వానిస్తామని తెలియజేస్తూ ప్రతి ఒక్కరు కూడా ఈ సభ విజయవంతం చేయడాన

న్యూఢిల్లీలో ఎస్‌సీవో రక్షణ మంత్రుల సమావేశం సందర్భంగా ఉజ్బెకిస్థాన్, బెలారస్, కిర్గిస్థాన్ రక్షణ మంత్రులతో భారత రక్షణ మంత్రి సమావేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:ఉజ్బెకిస్థాన్ రక్షణ మంత్రి లెఫ్టినెంట్ జనరల్ బఖోదిర్ కుర్బానోవ్, బెలారస్ రక్షణ మంత్రి లెఫ్టినెంట్ జనరల్ విక్టర్ ఖ్రెనిన్, కిర్గిస్థాన్ రక్షణ మంత్రి లెఫ్టినెంట్ జనరల్ బెక్బోలోటోవ్ బి అసంకాలీవిచ్‌తో భారత రక్షణ శాఖ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించారు. ఇవాళ న్యూదిల్లీలో (ఎస్‌సీవో) జరిగిన షాంఘై కోపరేషన్ ఆర్గనైజేషన్ సభ్య దేశాల రక్షణ మంత్రుల సమావేశం సందర్భంగా, ఈ మూడు దేశాల రక్షణ మంత్రులతో రాజ్‌నాథ్ సింగ్ విడివిడిగా భేటీ అయ్యారు. ద్వైపాక్షిక సంబంధాలను పెంపొందించే మార్గాలు గుర్తించడం ప్రధానాంశంగా, మూడు దేశాలతో రక్షణ సహకార స్వరూపాన్ని ఈ సందర్భంగా సమీక్షించారు. పరస్పర ప్రయోజనాలకు సంబంధించిన అంశాలపై కూడా చర్చించారు.

ఎస్‌సీవో రక్షణ మంత్రుల సమావేశం ముగిసిన తర్వాత, ఎస్‌సీవో సెక్రటరీ జనరల్ జాంగ్ మింగ్ కూడా భారత రక్షణ మంత్రితో సమావేశం అయ్యారు. భారతదేశ అధ్యక్షతన చేపట్టిన వివిధ కార్యక్రమాలపై చర్చించారు. ఎస్‌సీవో ఒడంబడికను అమలు చేయడానికి, సహకరించడానికి భారతదేశం కట్టుబడి ఉందని జాంగ్ మింగ్‌కు రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు.

సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన

ఖమ్మం, ఏప్రిల్ 28: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 32,33,35వ డివిజన్లలో శుక్రవారం సాయంత్రం నుడా నిధులు రూ.60లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సీసీరోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ,నుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దొన్వన్ సరస్వతి రవినాయక్,తోట ఉమారాణి వీరభద్రం, ఎల్లంపల్లి వెంకట్ రావు,సుడా డైరెక్టర్ మందడపు రామకృష్ణ,నాయకులు బోజెడ్ల రావ్మోహన్,బాలిని శ్రీనివాస్,కేసాగని రవి,గుండెపునేని కమలాకర్, కస్తూరి లక్ష్మీనారాయణ,పులిపాటి సంపత్ కొవరాంగ్, నల్లబెల్లి గౌతమ్,వీరభద్రం,ఈశ్వర్,శ్రీను, సతీష్ 32,33,35 డివిజన్ల నాయకులు, కార్యకర్తలు, డివిజన్ మహిళలు,మరియు మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు డిఈ నవ్య జ్యోతి,ఏఈ శోభన్ బాబు,వర్క్ ఇన్స్పెక్టర్ కొండల్,శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

పేదరికం నిర్మూలన కావాలంటే.. విద్యా విధానంలో సమూల మార్పులు

– హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ

వరంగల్ ఏప్రిల్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ శుక్రవారం వరంగల్‌లో పర్యటించారు.

మాజీ మేయర్ రాజేశ్వరరావును పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలలో నూతన విద్యా విధానం అమలు చేయాలని అన్నారు. పేదరికం నిర్మూలన కావాలంటే.. విద్యా విధానంలో సమూల మార్పులు తీసుకుని రావాలని.. అందరికీ విద్యను అందించాలని వ్యాఖ్యానించారు. దేశంలో పేదరిక నిర్మూలన కోసం కేంద్ర ప్రభుత్వం నూతన విధానం అమలు చేస్తోందని.. 2030 నాటికి దేశంలో నూతన విద్యా విధానం అమలు చేయాలనేది ప్రధాని మోదీ లక్ష్యమని.. హర్యానా రాష్ట్రంలో 2025 నాటికి నూతన విద్యా విధానం అమలు చేయాలని నిర్ణయం తీసుకున్నామని గవర్నర్ బండారు దత్తాత్రేయ స్పష్టం చేశారు.

నెక్సస్ హైదరాబాద్ మాల్‌లో ఛోటా భీమ్ పుట్టినరోజు వేడుకలో పాల్గొనండి

హైదరాబాద్, ఏప్రిల్ 28:ఇబ్బంది వచ్చినప్పుడల్లా, చాలా ఇష్టపడే కార్టూన్ పాత్ర ఛోటా భీమ్ మరియు అతని సాహసోపేత స్నేహితులు ఆ రోజును కాపాడుకోవడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారు. ఇప్పుడు మనం అతని ప్రత్యేక రోజును ఘనంగా జరుపుకునే సమయం ఆసన్నమైంది. పిల్లలు , పెద్దలకు నచ్చేయ్ చోట భీం వేడుకలు నెక్సస్ హైదరాబాద్ మాల్ లో రెండు రోజులు జరుగనున్నట్లు. నిర్వాహకులు తెలిపారు. చిన్నారులందరికీ వేసవి సెలవులను మసాలాగా మార్చేందుకు ఒక ఆహ్లాదకరమైన కార్యాచరణను రూపొందించింది. మాల్ ప్రియమైన సూపర్ హీరో ఛోటా భీమ్ పుట్టినరోజు వేడుకను నిర్వహిస్తోంది.వారాంతపు ఈవెంట్ వర్క్‌షాప్‌లు, డ్రాయింగ్ కాంపిటీషన్‌లు, డ్యాన్స్ పెర్ఫార్మెన్స్‌లు, హులా హూప్స్ పోటీలు మరియు సైన్స్ ప్రయోగాలు చేయడానికి డ్రెస్–అప్ గేమ్‌ల నుండి అద్భుతమైన ఎంపికల శ్రేణితో వినోదభరితమైన ఫియస్టాగా ఉంటుందని నిర్వహకులు తెలిపారు . మరెన్నో ఉత్తేజకరమైన కార్యకలాపాలు మిమ్మల్ని నేరుగా ఛోటా భీమ్ ప్రపంచంలోకి తీసుకువెళతాయి. చిన్న పిల్లలకు తమ అభిమాన సూపర్‌హీరోలను ఆహ్లాదకరమైన నేపథ్యంలో కలుసుకోవడానికి జీవితాంతం నిలిచిపోయే జ్ఞాపకాలను సృష్టించడానికి మాల్ అద్భుతమైన డెకర్ ఫోటో బూత్‌లను కూడా ప్రదర్శిస్తుంది. కాబట్టి, మీ ప్రియమైన వారిని నెక్సస్ హైదరాబాద్ మాల్‌కు తీసుకురండి చాలా నవ్వు, ఆనందం మరియు పుట్టినరోజు కేక్‌లో మునిగిపోయేలా గుర్తుంచుకునే రోజుగా మార్చుకోండి. ఏప్రిల్ 29, 30 తేదిలలో , 12 గంటల నుండి సాయంత్రం 8 గంటల వరకు ఎంజాయ్ చేయండి ఇక.

మే 6,7న 'శ్రీ వేంకటేశ తాపిన్యుపనిషత్' అంశంపై బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మగారి ప్రసంగం

ప్రముఖ ఉపాసకులు వేద వేదాంత విషయ సమన్వయ చక్రవర్తి 'బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ" గారు అనేక మార్లు ఉపన్యాసములు ఇచ్చి ప్రజలలో భక్తిని పెంపొందిస్తున్నారు. ఇదే పద్ధతిలో శ్రీ శర్మగారు "శ్రీ వేంకటేశ తాపిన్యుపనిషత్" అనే అంశంపై హైదరాబాద్‌లో కుషాయిగూడలోని శ్రీ పద్మావతి వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణమునందు మే 6,7 తేదీలలో సాయంత్రం 6.30 నుండి 8.30 వరకు ప్రవచనాలు ఉపన్యాస పరంపర చేయనున్నారు.

"శ్రీ వేంకటేశ తాపిన్యుపనిషత్"లోని అంశాలు భక్తి పూరితమైనవే గాక ఆధ్యాత్మికోన్నతికి తోడ్పడతాయని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా మనవి.

– భక్త బృందం

IN THE COURT OF THE HON'BLE MOTOR ACCIDENTS CLAIMS TRIBUBAL-CUM-XXVII ADDL. CHIEF JUDGE: CITY CIVIL COURT: AT SECUNDERABAD
O.P. NO.760 2022

Between:
Smt. Kondakal Laxmi and Others
.....Petitioners
And
Mr. Nama Srikanth and Others
..Respondents

To
Mr. Sivangula SP Chaitanya, S/o. Sivangula Srinivas Rao, Aged: Major, Occ:Owner of Crime Vehicle, R/o. H.No.3-224/B/4, Nayanagar, Kodad, Suryapet, Nalgonda District- 508 206
..Respondent No.2

Please take Notice that the above Petitioners have filed above case for compensation of Rs.15,00,000/- (Rupees Fifteen Lakhs Only) against the Respondents. The Hon'ble Court has ordered a Publication against you for service of summons by way of Paper Publication. Therefore, you are hereby directed to appear before the said court on **19-05-2023 at 10.30 A.M.** personally or through an Advocate, failing which the matter will be heard in your absence,

(BY ORDER OF THE COURT)
G. UDAY KUMAR
Advocate
Sree Latha Chatla
10-1-703, Plot No.514, 1st Floor,
Road No.10, Lane No.9, Kasturba Gandhi College Road,
West Marredpally, Secunderabad- 500 026.

పేదింటి అమ్మాయి పెళ్లికి

మై వేములవాడ ట్రస్ట్ చేయూత

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 28: (నేటినిజం ప్రతినిధి): పేదింటి అమ్మాయి పెళ్లికి మై వేములవాడ ట్రస్ట్ చేయూత అందించింది.

రామన్నపేట గ్రామానికి చెందిన కీ.శే తుమ్మన పల్లి శ్రీరాములు కూతురు అనూష వివాహం మే 3వ తేదీన జరుగనుంది. ఇంటి పెద్ద దిక్కు లేకపోవడంతోఅనూష వివాహానికి ఆర్థికసాయం చేయాల్సిందిగా ఆమె బంధువులు గురువారం రోజున మై వేములవాడ చారిటబుల్ ట్రస్టును కలిశారు. స్పందించిన ట్రస్ట్ వారు గ్రూపులు, ఇతర గ్రూపులలో పోస్టు చేయగా దాతలు నగుబోతు రవీందర్–జ్యోతి దంపతులు 5 వేల విలువ చేసే పట్టుచీర, వీర్ మహమ్మద్, నగుబోతు రఘురాం, బుస్సా బుచ్చిబాబులు 25 కిలోల చొప్పున బియ్యం, 10,000 రూపాయల విరాళాలు అందగా. శుక్రవారం అమ్మాయి కుటుంబ సభ్యులకు ట్రస్ట్ ఆధ్వర్యంలో అందజేశారు.

అనంతరం పెళ్లికూతురు అనూష మాట్లాడుతూ ట్రస్టు ద్వారా ఇంత పెద్ద మొత్తంలో ఆర్థికసాయం అందించినందులకు కృతజ్ఞతలు తెలిపింది.ఇట్టి కార్యక్రమంలో పెళ్లికూతురు అనూషతో పాటు ట్రస్టు సభ్యులు మధు మహేష్, నగుబోతు రవీందర్, డాక్టర్ బెజ్జంకి రవీందర్, నాగుల చంద్రశేఖర్, మహమ్మద్ అబ్దుల్ రఫిక్, పాత సంతోష్, ప్రతాప నటరాజు, గొండ ప్రసాద్, కొప్పుల హనుమాండ్లు, దాసరి గణేష్, దాసరి సాగరిక తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల విధి నిర్వహణలో క్రీడలు ఎంతగానో దోహదపడుతాయి-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 28: (నేటినిజం ప్రతినిధి): సిరిసిల్ల పట్టణంలోని మినీ స్టేడియంలో పోలీస్ అన్యువల్ స్పోర్ట్స్ మీట్ ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శాంతికపోతాలను, బెలూన్స్ ఎస్పీ ఎగురవేశారు. అనంతరం పోలీస్ సిబ్బంది ఒలంపిక్ కాగడ చేత భూని క్రీడాజ్యోతిని తీసుకొని పరేడ్ గ్రౌండ్ చుట్టు రన్ చేశారు. అనంతరం ప్రతిజ్ఞ నిర్వహించి, క్రీడలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణలో నిత్యం బిజీగా ఉన్నప్పటికీ సిబ్బంది క్రీడల్లో పాల్గొనడం వారిలో నూతనోత్సాహాన్ని నింపుతుందన్నారు. ఆటల్లో గెలుపోటములనేవి సహజమేమని, గెలుపోటముల కంటే టీమ్ స్పిరిట్ గొప్పదన్నారు. అధికారులకు సిబ్బంది ప్రతి ఒక్కరికి డ్యూటీ, ఫ్యామిలీ ఒత్తిడి ఉంటుందని అన్నారు. క్రీడలు ఆడటం వలన మానసిక ఉల్లాసం తో పాటు శారీరక దృఢత్వం కోనం ఏర్పడుతాయని అన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొనాలని, క్రీడలు అడడం వలన ఆరోగ్యంగా ఉంటారని అన్నారు.

పోలీస్ విభాగంలో విధినిర్వహణలో క్రీడలు అనేవి ఎంతో అవసరమైనవని, ఎంతో కఠినమైన పరిస్థితి ఎదుర్కొన వలసి వస్తుంది అని, శారీరకంగా ఈ క్రీడలు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. క్రీడలు అంటేనే ఒక పండుగ వాతావరణం అన్నారు. సిబ్బంది విదులు నిర్వహించడం వలన తమ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టలేక పోతుంటారని, ఈ క్రీడల వలన ఆరోగ్యం ఉత్సాహంగా ఉంటుందని, ఉల్లాసంగా గడపడానికి తోడ్పడుతుందని, ఎన్ని చాలేంజీలు వచ్చిన కూడా సిబ్బంది ఎదుర్కోవడానికి సిబ్బంది సిద్ధంగా ఉన్నారన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రారంభమైన తరువాత జిల్లాలో మొదటిగా నిర్వహిస్తున్న ఈ స్పోర్ట్స్ లో అందరూ గేమ్ స్పిరిట్ తో పాల్గొనాలని అన్నారు. ఈ క్రీడలు 2 రోజులు నిర్వహిస్తున్నామని, ఇక్కడ క్రీడలలో ఓడినా, గెలిచినా పండుగ వాతావరణం మాత్రమే ఉంటుందన్నారు. సిబ్బంది ఎల్లప్పుడు ఉల్లాసంగా ఉండాలనదే ఈ క్రీడల యొక్క గొప్పదనం అన్నారు. జిల్లా ఎస్పీ షటిల్, టేబుల్ టెన్నిస్, క్యారం సిబ్బందితో కలసి ఆడి అందరిని ఉత్సాహ పరిచారు. ఈ పోటీలు రెండు రోజుల పాటు డార్ హంటర్, సిరిసిల్ల స్క్వైకైర్స్, వేములవాడ విక్టర్స్, వేములవాడ రుద్రస్, సిరిసిల్ల సోల్జర్స్, డార్ రేంజర్స్ జట్ల మధ్య క్రికెట్, షటిల్ బ్యాట్మెంటన్, వాలీబాల్, బాస్కెట్ బాల్, కబడ్డీ, తగ్గాఫర్, హై జంప్, లాంగ్ జంప్, షాట్ పుట్, డిస్కస్ త్రో, జవలిన్ మరియు అథెలిటిక్స్ క్రీడలు జరుగుతాయని,. అన్ని ఆటలను చక్కగా సద్వినియోగ పర్చుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ లు విస్వప్రసాద్, నాగేంద్రచరి, రవికుమార్, సిఐలు అనిల్ కుమార్, ఉపేందర్, మోగిలి, వెంకటేష్, బన్సీలాల్, కిరణ్, కరుణాకర్, మాధుకర్, ఆర్ఐలు రజినీకాంత్, కుమారస్వామి, యాదగిరి, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నారుల అభివృద్ధికి అంగన్వాడి కేంద్రాలు దోహదపడతాయి

–ఆరెపల్లి సర్పంచ్ నవీన రాజు

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 28: (నేటినిజం ప్రతినిధి): అంగన్వాడి కేంద్రాలు చిన్నారులకు ఎంతో ఉపయోగపడతాయని వేములవాడ అర్బన్ మండలం ఆరెపల్లి సర్పంచ్ నవీన రాజు అన్నారు. ఆరెపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో శుక్రవారంవార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా చిన్నారులు చేపట్టిన సంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి, ఈ సందర్భంగా సర్పంచ్ నవీన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు ఆటపాట ద్వారా సృజనాత్మక విద్యను అందించడం అభినందనీయమన్నారు, అంగన్వాడి కేంద్రాలు పిల్లల విద్య అభ్యాసానికి తొలిమెట్టు అన్నారు, అంగన్వాడి కేంద్రంలో వార్షికోత్సవ వేడుకలను నిర్వహించడం మంచి కార్యక్రమం అన్నారు, ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయురాలు గంగవ్వ,పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

'బిచ్చగాడు 2' పై లేటెస్ట్ అప్‌డేట్.. రేపే ట్రైలర్ రిలీజ్

విజయ్ ఆంటోని ప్రధాన పాత్రలో నటించిన బిచ్చగాడు మూవీ బాక్సాఫీస్ దగ్గర సెన్సేషన్ క్రియేట్ చేసిన సంగతి తెలిసిందే. కాగా, ఈ సినిమాకి ఇప్పుడు సీక్వెల్ కూడా రెడీ అయింది. ప్రేక్షకులని మరోసారి తనదైన శైలిలో అలరించడానికి సిద్ధం అయ్యారు విజయ్ ఆంటోని. బిచ్చగాడు 2 నుండి రిలీజ్ అయ్యిన ప్రచార చిత్రాలు, వీడియోలు ఇప్పటికే ప్రేక్షకులని విశేషం గా ఆకట్టుకున్నాయి. కాగా, ఈ మూవీకి సంబంధించిన ట్రైలర్ ని రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు మేకర్స్.

ఈ సినిమాకి సంబంధించిన ట్రైలర్ ను రేపు ఉదయం 11 గంటలకు విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన సరికొత్త పోస్టర్ ను కూడా రిలీజ్ చేశారు మేకర్స్. పోస్టర్ లో విజయ్ ఆంటోని లుక్ స్టైలిష్ గా ఉంది. ఈ మూవీ మే 19న వరల్డ్ వైడ్ గా థియేటర్ల లో రిలీజ్ కానుంది.

ఇవి రోజూ తీసుకుంటే మెదడు ఎదుగుదల, ఏకాగ్రత సొంతం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:పరీక్షల్లో చదివినవి గుర్తుకురాకపోవడం, ఏకాగ్రత లేకపోవడం, మతిమరుపు వంటి సమస్యలను పలువురు యువతీ యువకులు ఎదుర్కొనడం చూస్తుంటాం. అయితే టీనేజర్లతో పాటు పెద్దలు సైతం రోజూ గుప్పెడు వాల్‌నట్స్ తీసుకుంటే ఏకాగ్రత పెరగడంతో పాటు జ్ఞాపకశక్తి మెరుగవుతుందని (ఊవజీశ్రీబిష్ట ంతిజూబ)స్పానిష్ పరిశోధకులు చేపట్టిన అధ్యయనంలో వెల్లడైంది.

నిత్యం వాల్‌నట్స్‌ను తీసుకునేవారిలో మెదడు చురుకుగా పనిచేయడం, మానసిక పరిస్థితిలో పరిపక్వత రావడం వంటి అంశాలను గుర్తించామని జర్నల్ ఈక్లినికల్ మెడిసిన్‌లో ప్రచురితమైన అధ్యయన వివరాలు వెల్లడించాయి. వాల్‌నట్స్‌లో ఒమెగా–3 తరహాలో అల్పా–లినోలెనిక్ ఫ్యాటీ ఆమ్లాలు ముఖ్యంగా వయోజనుల్లో మెదడు వృద్ధికి ఉపకరిస్తాయని పరిశోధకులు వెల్లడించారు. ఈ ఫ్యాటీ ఆమ్లాలతో మెదడులోని న్యూరాన్లు వృద్ధి చెంది, నూతన, పటిష్టమైన సినాప్సెస్ (నాడీకణాలు) వృద్ధికి దారితీస్తాయని అధ్యయనానికి నేతృత్వం వహించిన జోర్ది జుల్వెజ్ చెప్పారు.

బార్సిలోనాలోని 12 స్కూళ్లకు చెందిన 11 నుంచి 16 సంవత్సరాల లోపు వయసున్న 700 మంది విద్యార్థులపై పరిశోధన నిర్వహించిన అనంతరం ఈ వివరాలను వెల్లడించారు. బాలురు, బాలికలు యుక్తవయసులో క్రమం తప్పకుండా రోజూ వాల్‌నట్స్ తీసుకోవడం, కనీసం వారానికి మూడు సార్లు వీటిని తీసుకుంటే మెదడు ఆరోగ్యంగా ఎదగడంతో పాటు ఏకాగ్రత సాధించడం తేలికవుతుందని పరిశోధకులు అరిద్న పినర్ పేర్కొన్నారు.

పరీక్షల్లో ఫెయిలయ్యామన్న మనస్తాపం.. ఏపీలో 9 మంది ఇంటర్ విద్యార్థుల ఆత్మహత్య

అమరావతి, ఏప్రిల్ 28: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇంటర్మీడియట్ ఫలితాలు విషాదాన్ని మిగిల్చాయి. పరీక్షల్లో ఫెయిలయ్యామన్న ఆవేదనతో కొందరు విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ఈ ఏడాది మార్చి 15 నుంచి ఏప్రిల్ 4 వరకు జరిగిన ఇంటర్మీడియట్ పరీక్షలకు మొత్తం 10,03,990 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ పరీక్షలకు సంబంధించిన ఫలితాలను ఏపీ విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ బుధవారం రాత్రి వెల్లడించారు.

ఇంటర్ ఫస్టియర్‌లో 61 శాతం, సెకండ్ ఇయర్‌లో 72 శాతం మంది విద్యార్థులు పాసయ్యారు. ఫెయిలైన వారిలో కొందరు విద్యార్థులు మనస్తాపంతో ఆత్మహత్యలకు పాల్పడ్డారు. గురువారం ఉదయం నుంచి శుక్రవారం సాయంత్రం వరకు మొత్తం 9 మంది ఇంటర్ విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారు.

రాజా సింగ్ ను కలిసిన మత్ మందిర్ ప్రముక్ రేగుల మధుసూదన్ రావు



హైదరాబాద్ ఏప్రిల్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్);హిందూ పులి ఎంఎల్ఏ రాజా సింగ్ ను విశ్వ హిందు పరిషద్, మత్ మందిర్ ప్రముక్ రేగుల మధుసూదన్ రావు మర్యాద పూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా రాజా సింగ్ కాషాయ శాలువాతో సన్మానించారు. తెలంగాణ మఠ మందిరాల ఉద్దరణ మరియు మఠ మందిరాల పరిరక్షణ నిమిత్తం చర్చించారు. ఈ సందర్భంగా తప్పకుండా హిందూ జాతి ఉద్దరణ కై అహర్నిశలు పనిచేస్తానని రాజా సింగ్ హామీ ఇచ్చారు.

ఆహ్వానము
తెలంగాణ సాహితి & అరసం
సంయుక్త ఆధ్వర్యంలో
శ్రీశ్రీ జయంతి & మేడే సందర్భంగా
శ్రామిక కవిసమ్మేళనం
తేది : 30-04-2023, ఆదివారం సా. 5.30 గంటలకు
వేదిక : సుందరయ్య విజ్ఞాన కేంద్రం , బాగ్ లింగంపల్లి , హైదరాబాద్
అధ్యక్ష వర్గం
కె.ఆనందాచారి — రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , తెలంగాణ సాహితి
రాపోలు సుదర్శన్ — రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , తెలంగాణ అరసం
ముఖ్యఅతిథి
ఎస్వీ సత్యనారాయణ
కవి, రచయిత , పూర్వ ఏసీ పాట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం
విశిష్ట అతిథి
నాళేశ్వరం శంకరం
రాష్ట్ర అధ్యక్షులు, తెరసం
అభినందన
కందిమల్ల ప్రతాపరెడ్డి
ప్రముఖ రచయిత, ఇప్టా
బండి సత్తన్న
అభుద్యయ పాటల రచయిత , ప్రజానాట్యమండలి
కవిసమ్మేళనం నిర్వహణ
కెవిఎల్, సలీమ
స్వాగతం — తంగిరాల చక్రవర్తి
వందన సమర్పణ — శరత్ సుదర్శి
తెలంగాణ సాహితి & అరసం రాష్ట్ర కమిటీలు
9441779688 * 8897765417

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.